జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 11, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## పది రోజుల తర్వాత ఇంటికెళ్లిన చంద్రబాబు

- నేడు ఉత్తరాంధ్రకు



**విజయవాడ,మహానాడు:** సీఎం చంద్రబాబు పది రోజుల తర్వాత ఉండవల్లిలోని తన నివాసానికి వెళ్లారు. విజయవాడ వరదలు సంభించినప్పటి నుంచి ఆయన కలెక్టరెట్ లోనే ఉండి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పరిస్థితి అదుపులోకి రావడంతో ఆయన మంగళవారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. నేడు ఉత్తరాంధ్ర కు వెళ్లి అక్కడ వరదల కారణంగా నష్టపోయిన వారిని పరామర్శిస్తారు.

# వైసీపీ వ్యూహకర్తకు
# అంత సీన్ లేదట!

- వసూళ్ల పల్లవిలో 'మోహనరాగం'
- టీడీపీలో పనిచేసిన జగన్ తాజా వ్యూహకర్త
- యువగళం స్కెచ్‌తానదేనని బిల్డప్పు
- లోకేష్ టీమ్‌లో అనుబంధసంస్థల బాధ్యత
- పదవులిప్పిస్తానని తమ్ముళ్ల దగ్గర వసూళ్లు
- దాదాపు రెండు కోట్లు లాగించేశారట
- సర్దుబాటు కింద మరికొందరు తమ్ముళ్ల నుంచి వసూళ్లు
- అది తెలిసి గెంటేసిన లోకేష్
- ఇప్పుడు భారీ ప్యాకేజీతో జగన్ పంచన
- వ్యూహకర్త పనితనం తెలిసి విస్తుపోతున్న వైసీపీ నేతలు
- ఇంకా వ్యూహకర్తలెందుకంటున్న సీనియర్లు
- పార్టీ నడిపించే సొంత తెలివి లేదా?

(మార్తి సుబ్రహ్మణ్యం)



ఐసియులో ఉన్న పార్టీని జనరల్‌వార్డుకు పంపించి, అక్కడి నుంచి నేరుగా అధికారపగ్గాలందుకోవాలన్న కసితో పనిచేస్తున్న వైసీపీ అధినేత జగన్.. కొత్తగా పార్టీకి తెచ్చిపెట్టిన సలహాల డాక్టర్‌కు అంత సీనులేదని తేలింది. ఆయన కనీసం ఆర్ఎంపీ కాదుకదా, నాటుమందులు కూడా వాడటం తెలియని పనిమంతుడని.. అలాంటి శంకర్‌దాదా ఎంబిబిఎస్ ఉత్తి బిల్డప్ బాబూరావేనని తేలిందిట. అంతోటి పనోడికి బోలెడు ప్యాకేజీ ఇచ్చి తెచ్చుకున్న సదరు నయా సలహాదారు.. నేతల దగ్గర చిలక్కొట్టుడులోనే పనిమంతుడని తెలిసిన వైకాపేయులు, జగనన్న అమాయకత్వం చూసి కిసుక్కున నవ్వుకుంటున్నారట. ఆయన 'మోహనరాగం' అంతా చిన్న చితకా నేతల నుంచి డబ్బు లాగేసే వసూళ్లగానమేనట.

అసలు తమ పార్టీకి కొత్తగా వచ్చిన సలహాదారు ఎవరు? గతంలో ఎప్పుడూ ఆయన పేరు, ముక్కు మొహం కూడా వినిపించిన దాఖలాలు లేవు. సెఫాలజిస్టులకూ కొత్త 'మోహనరాగం' తెలియదంటున్నారు. అలాంటిది ఏకంగా జగనన్నే మన సలహాదారంటూ మన నెత్తిన పెట్టిన అంత పెద్ద మొనగాడు ఎవరు? అన్న ఆశక్తితో.. రంధ్రాన్వేషణ తెలిసిన వైకాపేయులకు, సలహాదారు గురించి బిత్తరపోయే నిజాలు తెలిసి, జగనన్న అమాయకత్వం చూసి జాలిపడుతున్నారట.

తమ పార్టీకి కొత్తగా వచ్చిన సలహాదారు.. ఏపాటి పనిమంతుడో తెలుసుకునేందుకు రంగంలోకి దిగిన వైకాపా సీనియర్లు, టీడీపీలోని తమ సన్నిహిత వర్గాల ద్వారా ఆయన గురించి వాకబు చేశారట. ఆ ప్రకారంగా సదరు సలహాదారు, టీడీపీ యువనేత ల్టో ష్ వద్ద కొన్నాళ్లు పనిచేశారట. అంతకుముందు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఓ గవర్నమెంటు ప్రాజెక్టును విజయవంతంగా చేశారట. మిగతా.. 2లో



## నిర్మలమ్మకు ఏపీ నష్ట తొలి నివేదిక

9లో



8లో

## వరద బాధితుల కోసం వెల్లువెత్తుతున్న విరాళాలు



### హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు
## హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,మహానాడు:** హుస్సేన్ సాగర్లో గణేష్ విగ్రహాల నిమజ్జనాలు చేసేందుకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నిమజ్జనాలు జరుగుతున్న చివరి సమయంలో ధిక్కరణ పటిషన్ సరికాదని కోర్టు పేర్కొంది. 2021 ఆదేశాల ప్రకారం గణేష్ నిమజ్జనం చేయాలని స్పష్టం చేసింది.

## రాజకీయ ముసుగులోని
# నేరస్తుల సంగతి తేలుస్తా...!

- ప్రజలు, అధికారుల సహకారంతో సమర్థవంతంగా విపత్తును ఎదుర్కొన్నాం
- ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటాం
- ఐదేళ్లలో వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు
- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు ఇబ్బందులు పడ్డ 6.5 లక్షల మంది ప్రజలు
- అధికార యంత్రాంగానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు
- బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం
- మూడు గండ్లు పూడ్చిన తీరును సీఎంకు వివరించిన అధికారులు
- ప్రతి ఒక్క బాధితుడిని ఆదుకుంటాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




**విజయవాడ, మహానాడు:** ప్రజలు, అధికారుల సహకారంతో 10 రోజుల్లో భారీ విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పదో రోజు పర్యటించిన ఆయన బుడమేరు గండ్లు మిగతా.. 2లో




### మహిళా యూనివర్సిటీకి
## చాకలి ఐలమ్మ పేరు

- మహిళా కమిషన్ సభ్యురాలిగా ఐలమ్మ మనుమరాలు శ్వేత
- తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం
- ఐలమ్మ స్ఫూర్తితో ఇందిరా గాంధీ భూ సంస్కరణలు
- చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించాం. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా మిగతా.. 2లో



## హవ్వ... సీఎం ఇంటిపై దాడి చేసిన వారిని పట్టుకోలేరా?

- దీనితో, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం పోయే ప్రమాదం
- అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అనే అనుమానం రావడం ఖాయం
- ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి ప్రతిపక్ష నేత ఇంటిపై, తెదేపా కార్యాలయంపై దాడి చేసిన వారంతా రాష్ట్రం విడిచి పారిపోయారా?
- కోర్టు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకపోయినా పోలీసులు అరెస్టు చేయాలనుకుంటే చేయలేరా?
- కాదంబరీ జత్వాని కేసులో నిందితులైన పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలి
- నా కేసులో నిందితులుగా పేర్కొన్న డిజి ర్యాంక్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- వరద ప్రమాదం నుంచి ప్రజల్ని కాపాడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిపై చర్యలు తీసుకుంటారనే ఆశిస్తున్నా
- కొల్లేరు సరస్సును ప్రక్షాళన చేయాలి
- వయసు కేవలం ఒక నెంబర్ మాత్రమే నిరూపించిన ఘనత చంద్రబాబు నాయుడుదే
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

7లో

### బాధితులకు జగన్ సాయం
# 57 కోట్లు?

- టీడీపీ దాడిలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకూ కోటి రూపాయలు
- 36 మంది కార్యకర్తలు చనిపోయారంటూ గతంలో ఢిల్లీలో జగన్ ధర్నా
- మొత్తం 93 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న జగన్
- మొన్నటి కోటి సాయంపై వెక్కిరింపులతో దిద్దుబాటు
- సాయం చేయరన్న చెడ్డపేరు చెరిపేసుకునే ఎత్తుగడ
- ఒక్కో మృతుడి కుటుంబానికి కోటి సాయం
- ప్రభుత్వానికి ధీటుగా సాయం చేయాలన్న వ్యూహం
- భారతితో కలసి బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులివ్వాలని నిర్ణయం
- జనాలకు చేరువయ్యేందుకు జగన్ తపన
- పిసినారి పేరును తొలగించుకునే యత్నం



2లో..

### రేవంత్.. ఇవిగో ఆధారాలు..
## దమ్ముంటే చర్యలు తీసుకోండి

- ఈ కంపెనీలపై చర్యలు తీసుకోండి
- బడా కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
- ఫాతిమా కాలేజీ నిర్మాణం చేపడితే ఎందుకు కూల్చడం లేదు?
- ఫాతిమా కాలేజీకి నోటీసులు ఇచ్చారా లేదా?
- ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా?
- హైడ్రాపై ఎంఐఎం పార్టీ ఒత్తిడి
- బీఆర్ఎస్ హయాంలో 25 చెరువులు కట్టబెట్టిన కంపెనీల జాబితా విడుదల చేసిన బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్
- దమ్ముంటే వాటిపై చర్యలు తీసుకోవాలని సవాల్




**హైదరాబాద్,మహానాడు:** రాష్ట్రంలో హైడ్రా పేరుతో హడావుడి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేదలు, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తోంది. నిజంగా హైడ్రాకు, మిగతా.. 2లో

### ఏపీ-తెలంగాణ రాష్ట్రాల్లో
## మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్

- గతంలో గట్టి ప్రయత్నం చేసిన కేసీఆర్ సర్కారు
- దానిని కొనసాగించిన రేవంత్ సర్కారు
- 8 కాలేజీల కోసం ప్రయత్నించిన రేవంత్ సర్కారు
- వాటిలో నాలుగు కాలేజీలకు అనుమతి
- ఏపీలో రెండు కాలేజీలకు ఓకే
- కడప, పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాలు

**ఢిల్లీ,మహానాడు:** తెలుగు రాష్ట్రాలకు ప్రధాని నేరంద్ర మోడీ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తెలంగాణాలో నాలుగు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు కొత్త ప్రభుత్వ కాలేజీలకు మిగతా.. 2లో






## రేవంత్.. ఇవిగో ఆధారాలు.. దమ్ముంటే చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నాలాలు, చెరువులను కబ్జాల చెర నుంచి విడిపించడానికి ప్రయత్నం చేయాలి.

కబ్జాలకు పాల్పడి చెరువులను ఆక్రమించుకున్న కట్టడాలను కూల్చితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, రాష్ట్రంలో హైడ్రా పేరుతో జరుగుతున్న తంతు చూస్తుంటే అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద, చెరువుల సుందరీకరణ పేరుతో హైదరాబాద్ లో 25 చెరువులను బడా కంపెనీలకు ధారదత్తం చేసింది. వివిధ కంపెనీలకు చెరువులను కట్టబెట్టింది. వివిధ కంపెనీలు ఆయా చెరువుల కబ్జాలకు పాల్పడి ఎఫ్టీఎల్ పరిధిలోకి చొచ్చుకొచ్చాయి. ఇంకొన్నేమో బఫర్ జోన్ వదలకుండానే నిర్మాణాలు చేపట్టి, రూ.వందల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టాయి.

నానక్‌రామ్ గూడలో మీనాక్షి ఇన్ ఫ్రా స్ట్రక్చర్ వద్ద చెరువుల్లో మధ్య నుంచి రోడ్డు నిర్మించి, బహుళ అంతస్థుల కట్టడాలు నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వంశీరామ్ బిల్డర్స్ పేరుతో అనేక నిర్మాణాలు చేపట్టారు.

సల్కం చెరువులో అక్రమంగా ఎంఐఎం కి సంబంధించిన ఫాతిమా కాలేజీ నిర్మాణం చేపడితే ఎందుకు కూల్చడం లేదు..?

ఫాతిమా కాలేజీకి నోటీసులు ఇచ్చారా లేదా..? హైడ్రా అధికారులు సమాధానం చెప్పాలి.

ఎంఐఎం పార్టీ చెరువులను కబ్జా చేసినా, నిర్మాణాలు చేపడితే రాష్ట్ర ప్రభుత్వం కనీసం వారి దరిదాపుల్లోకి కూడా వెళ్లేందుకు ధైర్యం చేయడం లేదు.కేవలం పేదలను, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బంది పెట్టాలనుకోవడం సబబు కాదు.ఎంఐఎం పార్టీకి చెందిన ఫాతిమా కాలేజీకి ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయమా..?

హైడ్రాపై ఎంఐఎం పార్టీ ఒత్తిడి తీవ్రమైనట్లు అనుమానం తలెత్తుతున్నది. హైడ్రా కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులను కూడా మార్చే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఎంఐఎంకు తలొగ్గి కాంగ్రెస్ పాలన చేస్తున్నది.

హైదరాబాద్ నగరంలో 25 చెరువులు వివిధ వ్యాపారస్తులు, కంపెనీల ఆధీనంలోకి వెళ్లాయి. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయల విలువ గల ప్రభుత్వ భూములు, చెరువులకు ఎఫ్టీఎల్ లు ఫిక్స్ చేసి బడా వ్యాపారస్తులకు కట్టబెట్టింది.

ఇరిగేషన్ అధికారులకు సంబంధం లేకుండా, చెరువులకు ఎఫ్టీఎల్ పరిధిని ఫిక్స్ చేసి వివిధ కంపెనీలకు అనుమతులు ఎలా జారీ చేస్తారు.. అక్రమంగా ఆక్రమణలకు పాల్పడి, చెరువులను కబ్జా చేసి వేల కోట్ల రూపాయలు వ్యాపారాలు చేస్తున్న బడా కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం ఎందుకు.?

నగరంలోని 25 చెరువులే కాకుండా నిజాం నుంచి ఇప్పటివరకు ఆక్రమణకు గురైన భూముల వివరాలకు సంబంధించి చాలా రికార్డులు మాయమయ్యాయి. ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేస్తాం.. న్యాయం చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాం. ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో జరిగిన చెరువుల ఆక్రమణల గోల్ మాల్ వ్యవహారంపై సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంపెనీలకు చెరువులను కట్టబెట్టిన 25 చెరువుల వివరాలు:**

శేరిలింగంపల్లి (గోపి చెరువు) -అరబిందో, నానక్ రాంగూడ (భగీరథమ్మ) -మీనాక్షి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్, మూసాపేట (మైసమ్మ చెరువు) - వాసవి, ఇబ్రహీంబాగ్ (ఇబ్రహీంబాగ్ చెరువు) - సైబర్ మియాడోస్, నానక్ రాంగూడ (నానక్ రాంగూడ చెరువు) - జయభేరి ప్రాపర్టీస్, చందానగర్ (గంగారాం చెరువు) - శర్వాణి వెంచర్స్ అండ్ ఎవెన్యూస్, మదీనాగూడ (మదీనాగూడ చెరువు) -ఇండిస్ స్మార్ట్ హోమ్స్ ప్రై.లిమిటెడ్, కొండాపూర్ (మజీద్ బండ లేక్) -సుమధుర ఇన్ఫ్రాకాన్ ప్రై.లిమిటెడ్, ఖానామెట్ (ముల్లకత్వ చెరువు) -మహిరా వెంచర్స్ ప్రై.లిమిటెడ్, పటాన్ చెరువు (సకి చెరువు) - ఇన్కార్ లేక్ సిటీ ప్రాజెక్ట్స్, పటాన్ చెరువు (తిమ్మక చెరువు) -ఏపీఆర్ ప్రాజెక్ట్స్, గోపన్ పల్లి(చిన్న పెద్ద చెరువు) -హానర్ ఎస్టేట్ ప్రై.లిమిటెడ్, హైదర్ నగర్ (ఎల్లమ్మ చెరువు) - భవ్య కన్ స్ట్రక్షన్, నానక్ రాంగూడ (విప్రో లేక్) -వంశీరాం బిల్డర్స్, కూకట్ పల్లి (కూకట్ పల్లి లేక్) -నయాన్ కన్ స్ట్రక్షన్, ఖాజాగూడ(ఎల్లమ్మ చెరువు) - నిహారిక ప్రాజెక్ట్స్, ఖానామెట్ (మొండికుంట) -వాసవి హోమ్స్, యాప్రాల్ (యాప్రాల్ లేక్) -జీకే కన్ స్ట్రక్షన్, సఫిల్ గూడ (సఫిల్ గూడలేక్) -జైన్ కన్ స్ట్రక్షన్, కూకట్ పల్లి (ఐడీఎల్ చెరువు) - గోల్ఫ్ ఆయిల్ లిమిటెడ్, మన్సూరాబాద్ (పెద్దచెరువు) -గ్రీన్ లీవ్స్ ఇన్ఫ్రా, గుట్టలబేగంపేట చెరువు -అయ్యన్న ఫౌండేషన్, మదీనాగూడ (రామసముద్రం) -వెర్టెక్స్ హోమ్స్.

## తెలంగాణకు సవాల్‌గా భారీ రుణభారం

- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వండి
- తెలంగాణను మేం ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర
- ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహానాడు:**

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్ గా పిలుస్తున్నాం. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. మన దేశాభివృద్ధి లో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుంది.

బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది.




భారీ రుణ భారం తెలంగాణకు సవాల్ గా మారింది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో బడ్జెట్ రుణాల తో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయి. గత పదేళ్లలో ప్రభుత్వం భారీ గా అప్పులు తీసుకుంది. రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది.

రుణాలు, వడ్డీ చెల్లింపులు ఇప్పుడు సక్రమంగా నిర్వహించక పోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వండి.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించండి.

కేంద్ర పన్ను ల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను, 41% నుంచి 50%కి పెంచండి. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాం. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు, మేం సంపూర్ణంగా సహకారిస్తాం. తెలంగాణను మేం ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం.

తెలంగాణకు తగినంత సహాయం అందించండి. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తాం. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నాం.. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగ పడతాయని మేం నమ్ముతున్నాం.

## వైసీపీ వ్యూహకర్తకు అంత సీన్ లేదట!

(మొదటిపేజీ తరువాయి..)

తర్వాత లోకేష్ వద్ద చేరిన సలహాదారు, టీడీపీ అనుబంధసంస్థల వ్యవహారం చూసేవారట.

ఆ హోదాను అడ్డుపెట్టుకుని పార్టీ పదవులు ఆశించే నాయకులను రక్తం వచ్చేలా గోకేవారట. ఒక్క గుంటూరు నగరానికే చెందిన పలువురు యువ నేతల వద్ద, దాదాపు 50 లక్షలు నాకేశారని తెలిసిందట. మరికొందరి వద్ద చేబదులుగా మరికొన్ని లక్షలు లాగించేశారట. ఆవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఆశించే తమ్ముళ్ల వద్ద, దాదాపు 2 కోట్లు నాకేశారని తెలుసుకున్న వైకాపేయులు నోరెళ్లబెట్టారట.

ఇక మంగళగిరి వద్ద ఉన్న చెరువును అభివృద్ధి చేయాలన్న లోకేష్ ప్రయత్నాలను సైతం, సలహాదారు సద్వినియోగం చేసుకున్నారని.. ఈ ఘనకార్యాలన్నీ ఆలస్యంగా తెలుసుకున్న లోకేష్, నీలాంటి పనిమంతుడిని భరించలేమని గెంటేశారని తెలుసుకున్న వైకాపేయులు.. నోరెళ్లబెడుతున్నారట.

అన్ని లెక్కలు వేసుకుని నిర్ణయాలు తీసుకునే జగనన్న, పోయి పోయి ఇలాంటి పనోడిని బోలెడు ప్యాకేజీ ఇచ్చి, మాపై రుద్దుతున్నాడేంటి చెప్మా అని తలపట్టుకుంటున్నారట. అసలు లోకేష్ యువగళం స్కెచ్‌ను తానే రాబిన్‌శర్మకు ఇచ్చానని, అందులో ఆయన గొప్పతనమేదీ లేదని, అదంతా తన ప్రతిభేనన్న సొంత డబ్బా వాయించుకుని, అదే డబ్బాను జగన్ దగ్గర కూడా వాయించినట్లు తెలుసుకుని నోరెళ్లబెడున్నారట.

అయినా పార్టీ పెట్టి ఇన్నేళ్లయి, ఐదేళ్లు అధికారంలో ఉన్న పార్టీకి ఇంకా ఇలాంటి 'పనిమంతులు' అవసమా అని వైసీపీ సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. 'ఇలాంటి వాళ్లందరినీ మాపై రుద్దుతున్న జగన్ తెలివిని ఏమనాలో అర్థం కావడం లేదు. రాజకీయాలు తెలియని ఇలాంటి వారి నుంచి, మమ్మల్ని రాజకీయాలు-వ్యూహాలు నేర్చుకోమని చెబుతున్న జగన్ ఎప్పటికి బాగుపడతాడో మాకు అర్థం కావడం లేదు. అంటే ఇన్నేళ్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీగా గెలిచిన మేం ఏమీ తెలియని ఇలాంటి సలహాదారుల మాటలు వినాలన్నమాట. ఖర్మ' అని.. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన ఓ మాజీ మంత్రి తలపట్టుకున్నారు.

"అసలు పార్టీ ఎందుకు ఓడిపోయిందో మాలాంటి వాళ్లతో మాట్లాడితే జగన్‌కు నిజాలు అర్థమవుతాయి. ఇప్పుడు ఏం చేయాలో మాలాంటి వాళ్లను సలహాలు అడిగితే చెబుతాం. తన వైఖరి కారణంగా దూరమైన మీడియాను మళ్లీ దగ్గర చేసుకోవడం ఇప్పుడు రాజకీయంగా మాలాంటి నాయకులకూ అవసరం. కానీ ఇప్పటికీ ఆయన మాకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు. ఇంకా సీఎంగా ఉన్నారని భావిస్తున్నారు. కేవలం ట్వీట్లు, ప్రెస్‌నోట్ల ద్వారా జనాలకు మళ్లీ దగ్గరవాలనుకుంటున్నారు. ఇలాగైతే మాలాంటి వాళ్లు ఎక్కువకాలం పార్టీలో కొనసాగలేం. టీడీపీ-జనసేనలో చేరే అవకాశం లేని వారు మాత్రమే, ఈ పార్టీకి మిగులుతార'ని మరో మాజీ మంత్రి కుండబద్దలు కొట్టారు.

అయితే జగన్ ధీమాకు మరో కారణం లేకపోలేదని మరికొందరు నాయకులు చెబుతున్నారు. 'మనం వీలైనన్ని ఎక్కువ పథకాలు జనాలకు ఇచ్చాం. అంతకుమించి ఏ నాయకుడూ ఇవ్వలేరు. అయినా ప్రజలు మనల్ని ఓడించారు. ఇప్పుడు చంద్రబాబు మనకంటే ఎక్కువ ఏమీ ఇవ్వలేరు. కాబట్టి మళ్లీ అధికారాన్ని మళ్లీ మనకే బంగారుపళ్లెంలో అప్పగిస్తారు. కాకపోతే అప్పటివరకూ మనపై పెట్టే కేసులు, అరెస్టులను భరించాలి. దానికి మన లీగల్ టీమును సిద్ధం చేశా. కోర్టులున్నాయి కాబట్టి మీకేమీ భయం లేదు. మీరు మీ నియోజకవర్గాల్లో గట్టిగా నిలబడండి చాలు. ఇప్పటికే సొంత పార్టీ నేతలు చంద్రబాబు తమకేమీ చేయడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. ఇవన్నీ మనకు కలసివచ్చేవేనని జగన్‌ను ఇటీవల మేం కలసిన సందర్భంలో ధీమాతో చెప్పారు. 11సీట్లు వచ్చినా, రాజ్యసభ సభ్యులు చాలామంది వెళ్లిపోతారని తెలిసినా వారిని పిలిచి మాట్లాడకపోవడానికి ఆ ధీమానే కారణం' అని ఓ మాజీ మహిళా మంత్రి, జగన్ ధీమాను విశ్లేషించారు.

ఇటీవల రాజ్యసభ సభ్యులు పార్టీ నుంచి వెళ్లిపోయేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని పిలిపించి ఓసారి మాట్లాడాలని ఓ సీనియర్ నేత జగన్‌కు సూచించారట. అయితే అందుకు స్పందించిన జగన్ 'ఎలాగూ వెళ్లాలని డిసైడ్ అయిన వాళ్లతో మాట్లాడటం ఎందుకులేన్నా. వెళ్లేవాళ్లని ఆపడం ఎందుకు' అని తేలిగ్గా కొట్టిపారేసినట్లు తెలిసింది.

## ఏపీ-తెలంగాణ రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలకు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి..)

అనుమతిచ్చింది. ఈ మేరకు మంగళవారం రాత్రి కేంద్ర ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణాలోని యాదాద్రి భువనగిరి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ లోని మెడికల్ కాలేజీలకు.. కడప, పాడేరు లో ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. కేంద్ర అనుమతి ఇచ్చింది. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నాలుగు కాలేజీల్లో 2024- 25 సంవత్సరానికి గాను ఎంబీబీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లు కూడా చేసుకోవచ్చని చెప్పింది.

## రాజకీయ ముసుగులోని నేరస్తుల సంగతి తేలుస్తా...!

(మొదటిపేజీ తరువాయి..)

పూడ్చిన ప్రదేశాలకు కాలినడకన వెళ్ళి పరిశీలించారు. గండ్లు పడిన తీరు, వరద ప్రవాహం గురించి అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ పడని వర్షాలు పడ్డాయని, ప్రకృతి కన్నెరజేసిందన్నారు. కృష్ణానదిలో రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడం, డ్రెయిన్లు పొంగడం, అదే సమయంలో బుడమేరుకు పెద్ద ఎత్తున నీరు రావడం.. ఇలా అన్నీ కలిసి ప్రజా జీవితాన్ని అతలాకుతలం చేశాయన్నారు.

మూడు రోజుల పాటు ఏం చేయాలో.. ఎలా చేయాలో అర్థం కాలేదు. గత పాలకులు ఐదేళ్లలో వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేశారని, భ్రష్టు పట్టించారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లుగా బుడమేరు ఆక్రమణలకు గురైందని, అక్రమ కట్టడాలు కట్టారని, అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకున్నారన్నారు. ఒకానొక దశలో బుడమేరు పూడుకుపోయే దశకు చేరిందన్నారు. ఐదేళ్లలో చెత్తాచెదారం తీయకపోవడం వల్ల అవి పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంగా మారాయన్నారు.

గత ప్రభుత్వం బుడమేరు గట్లను పట్టించుకోకపోవడం వల్ల దాదాపు 6 లక్షల మంది ప్రజల జీవితాలు అతలాకుతలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్మార్గ పాలన వల్ల లక్షలాది మంది కష్టపడే పరిస్థితి వచ్చిందన్నారు. బుడమేరును కట్టడి చేయకపోవడం వల్ల విజయవాడలో పరిస్థితి ఎలా ఉందో అందరూ చూశారని, గండ్లు పడకుండా



ఉండి ఉంటే ఇంత కష్టం ఉండేది కాదన్నారు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ అధికారులు రేయింబవళ్లు కష్టపడి బుడమేరుకు పడిన మూడు గండ్లను పూడ్చారని పేర్కొన్నారు. ఇప్పటికి కొంత లీకేజీలు ఉన్నాయని, కట్టను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో నారా లోకేష్ సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించారని, డ్రోన్ లైవ్ ద్వారా గండ్ల పూడ్చివేత పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని తెలిపారు. అధికార యంత్రాంగం అహర్నిశలు శ్రమించిందన్నారు. ప్రజలు సైతం సహకరించారన్నారు.

ప్రతి ఒక్క ఇంటికీ ఆహార పొట్లాలు పంపించాలని ప్రయత్నించామని, ఒకరోజు 10 లక్షల ఆహార పొట్లాలు పంపించామని చెప్పారు. హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో బాధిత ప్రజలకు ఆహారం, తాగునీరు అందించాం. ఎంత ప్రయత్నించినా చివరన ఉండే ప్రజలకు సరిగా సాయం అందించలేకపోయామన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు అనేక మంది దాతలు ముందుకొస్తున్నారన్నారు. కొందరు ఆర్థిక సాయం చేస్తుంటే.. మరికొందరు ఆహారం, వస్త్రాలు సాయం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందరూ సాయం చేస్తుంటే గత పాలకులు మాత్రం విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓడిపోయారని ప్రజలపై కక్ష తీర్చుకోవాలనే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.

ఏ మాత్రం సిగ్గులేకుండా కృష్ణా నదిలో 11.20 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పుడు లెక్కలేనితనంతో 3 బోట్లు వదిలిపెట్టి 170 ఏళ్ల చరిత్ర గల ప్రకాశం బ్యారేజ్ ను డ్యామేజ్ చేసేందుకు ప్రయత్నించారన్నారు. ఆ బోట్లు 15 మెట్రిక్ టన్నులు ఉండే కౌంటర్ వెయిట్ ను ఢీకొట్టడం వల్ల రెండుగా విడిపోయాయన్నారు. అవే బోట్లు కౌంటర్ వెయిట్‌కు కాకుండా కాలమ్ ను ఢీకొట్టి ఉంటే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని వివరించారు. బోట్లను సరిగా ఉంచుకోకపోతే ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. బోట్లు విపక్షానివి కావనుకుంటే సంబంధిత రంగులు ఎందుకు వేశారన్నారు. బోట్లు వదిలిన వారిని వదిలిపెట్టం. కఠిన చర్యలు తీసు కుంటాం. ఈ ఘటనను జాతిద్రోహం, విద్వేషంగా భావిస్తున్నా మన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

వరద ప్రాంతాల్లో 10 రోజులు మంత్రులు, ఉన్నతాధికారులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది కష్టపడి పనిచేశారన్నారు. అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం చేసిన త్యాగాలు చరిత్ర గుర్తుపెట్టుకుంటుం





దన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ సాయంతో వరద సహాయక చర్యలు త్వరితగతిన చేపట్టామన్నారు.

టెలీకాన్ఫరెన్స్ లు పెట్టి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిపై సమీక్ష చేసి ప్రాణ నష్టం, పంట నష్టం బాగా తగ్గించగలిగాం కానీ ఆస్తినష్టం తగ్గించలేకపోయామన్నారు. ఇళ్ళలోని గృహోపకరణాలన్నీ నీట మునిగిన పరిస్థితి. ప్రజలను ఆదుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఫైరింజన్ల సాయంతో ఇళ్లు శుభ్రం చేస్తున్నామన్నారు.

ప్రతి ఒక్క ఇంటికి ఎన్యూమరేషన్ టీమ్ ను పంపించామని,యాప్‌ద్వారా డేటా సేకరించామని తెలిపారు. లక్ష కుటుంబాల డేటాను అప్ డేట్ చేశామని, విజయవాడలోనే కాదు లంక ప్రాంతాల్లో గ్రామాలు సైతం దెబ్బతిన్నాయి. కొల్లేరు ప్రాంతం దెబ్బతింది. ఏలేరు దిగువ ప్రాంతం దెబ్బ తింది. విశాఖపట్నంలో కొండచరియల వల్ల కొంత ప్రాంతం దెబ్బ తిన్నది.. వాటన్నింటినీ అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు.

వాహనాల స్పేర్ పార్ట్స్‌కు కూడా 100 శాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రజలు కోలుకొని ధైర్యంగా ముందుకు వెళ్లే వరకు అండగా ఉంటామన్నారు. బుధవారం నుండి ఉత్తరాంధ్రలో పర్యటించనున్నట్టు తెలిపారు. ఏలేరు బాధితులు, విశాఖ బాధితులను పరామర్శిస్తానన్నారు. అనంతరం నందివాడ, కొల్లేరు, బాపట్ల లంక బాధితులను, వేమూరు బాధితులను పరామర్శిస్తానన్నారు.

సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి కానీ మేం రాత్రింబవళ్లు కష్టించి పనిచేశామన్నారు. వరద సహాయక చర్యల్లో రాత్రింబవళ్లు పనిచేసి ఎందరికో స్ఫూర్తినింపిన ప్రతి ఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. సమాజం కోసం చూపిన చొరవగా అభివర్ణించారు.

మీడియా ప్రతినిధులు సైతం ప్రభుత్వ సమాచారం ప్రజలకు చేరవేయడంలో బాగా పనిచేశారని అభినందించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కృషిని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు కిడ్డీ బ్యాంకుల్లో నుండి డబ్బు తీసుకొచ్చి వరద బాధితులకు అందించమని సాయం చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు. రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్థుల ముసుగు తొలగిస్తామని నేరస్థుల్ని ప్రజల ముందు నిలబెడతామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.

## మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు

(మొదటిపేజీ తరువాయి..)

నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఐలమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని మా ప్రభుత్వం భావిస్తోంది.

తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం. దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేశారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఇందిరా గాంధీ భూ సంస్క రణలు తెచ్చారు. భూమి పేదవాడి ఆత్మగౌరవం..అందుకే ఇంది రమ్మ పేదలకు లక్షల ఎకరాలను పంచిపెట్టారు. ధరణి ముసు గులో కొందరు పేదల భూములను గుంజుకునే కుట్ర చేశారు. పేదల భూములను కాపాడేందుకే ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 11, సెప్టెంబర్ 2024

# బాధితులకు జగన్ సాయం 57 కోట్లు?

- టీడీపీ దాడిలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకూ కోటి రూపాయలు
- 36 మంది కార్యకర్తలు చనిపోయారంటూ గతంలో ఢిల్లీలో జగన్ ధర్నా
- మొత్తం 93 కోట్లు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న జగన్
- మొన్నటి కోటి సాయంపై వెక్కిరింపులతో దిద్దుబాటు
- సాయం చేయరన్న చెడ్డపేరు చెరిపేసుకునే ఎత్తుగడ
- ఒక్కో మృతుడి కుటుంబానికి కోటి సాయం
- ప్రభుత్వానికి ధీటుగా సాయం చేయాలన్న వ్యూహం
- భారతితో కలసి బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులివ్వాలని నిర్ణయం
- జనాలకు చేరువయ్యేందుకు జగన్ తపన
- పిసినారి పేరును తొలగించుకునే యత్నం

(మార్తి సుబ్రహ్మణ్యం)

నయా పైసా సాయం చేయరనే చెడ్డపేరున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం జగనన్న.. తాజా వరదల నేపథ్యంలో ఆ చెడ్డపేరు తొలగించుకునేందుకు తంటాలు పడుతున్నారట. వ్యాపారస్తుడైన జగన్‌కు ఉన్న పిసినారి అన్న పేరు..ఇటీవల బెజవాడ వరద బాధితుల సహాయార్ధం జగన్ ప్రకటించిన కోటి రూపాయల విరాళంతో బట్టబయలయింది. నిజానికి మంచి పేరు తీసుకురాకపోగా, బూమెరాంగయింది.

"లక్షకోట్ల ఆస్తిపరుడైన జగన్ ప్రకటించిన కోటిరూపాయలు ఏం చేసుకోవాలి? అంత డబ్బు ఎక్కడ దాచిపెట్టుకోవాలం"టూ.. సోషల్‌మీడియాలో వ్యంగ్యాస్త్రాలు వెల్లువెత్తడం, జగన్‌ను నైతికంగా ఇరుకున పడేసింది. ఆయన ఇమేజీని దారుణంగా డామజీ చేసింది. దానితో వ్యూహం మార్చి, ప్రభుత్వానికి ధీటుగా బాధితులకు భారీ సాయం చేయడం ద్వారా.. తనపై ఉన్న 'పిసినారి' అనే మచ్చ తొలగించుకోవాలని, నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అందులో భాగంగా ఇటీవల బెజవాడలో కురిసిన భారీ వర్షాలతోపాటు, రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ఇప్పటివరకూ మృతి చెందిన 57 మంది కుటుంబాలకు.. కోటి రూపాయల చొప్పున, 57 కోట్ల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించినట్లు జగన్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తాజాగా వైసీపీ అధికార మీడియా సాక్షిలోనే 57 మంది మృతి చెందినట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడు నెలల్లో టీడీపీ చేసిన దాడిలో 36 మంది వైసీపీ కార్యకర్తలు మృతి చెందారని జగన్ ఆరోపించారు. దానిని నిరసిస్తూ ఆయన ఢిల్లీలో ఆందోళన నిర్వహించారు. వీరందరికీ కలిపి ఒకేసారి ఇచ్చే చెక్కును, జగన్ తన భార్య భారతీతో కలసి ఇస్తారంటున్నారు. దీనికి సంబంధించి బాధితుల కుటుంబ వివరాలు తీసుకోవాలని, తన జిల్లా పార్టీ నేతలకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు.

నిజానికి జగన్ పార్టీ స్థాపించిన తర్వాత ఇప్పటివరకూ ఎన్నోసార్లు వరదలు, తుపాన్లు వచ్చాయి. అయితే ఏ ఒక్క సందర్భంలోనూ ఆయన.. బాధితులకు ఒక్కసారి కూడా వ్యక్తిగత సాయం గానీ, పార్టీ నుంచి విరాళాలు గానీ ఇచ్చిన దాఖలాలు గానీ లేవు. పోనీ పార్టీ నిధులు ఏమైనా తక్కువా అంటే అదీకాదు. వైసీపీ బ్యాంకు ఖాతా దాదాపు 400 కోట్ల రూపాయల పైమాటేనంటున్నారు. ఇటీవల ఎలక్టోరల్ బాండ్స్ వ్యవహారం బట్టబయలయినప్పుడు, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలు చదివించుకున్న పార్టీల్లో బీఆర్ఎస్ తర్వాత వైసీపీనే కావడం గమనార్హం. కాబట్టి బాధిత కుటుంబానికి–మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు కోటి రూపాయలివ్వడం, జగన్‌కు పెద్ద కష్టం కాదంటున్నారు.

సహజంగా టీడీపీ తన ఎన్టీఆర్ ట్రస్టు నుంచి ఇప్పటి వరకూ బాధితులకు వందల కోట్ల సాయం చేసింది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రకృతి ప్రకోపించిన ప్రతి సందర్భంలోనూ, ఎన్టీఆర్ ట్రస్టు బాధితుల సాయంలో ముందుంటుంది. టీడీపీ సైన్యం స్వయంగా సహాయ కార్యక్రమాల్లో దిగుతుంటుంది.

చంద్రబాబునాయుడు విపక్షనేతగా ఉండే సందర్భాల్లో అయితే రోజుకు హీనపక్షం, 50 మందికి వివిధ రూపాల్లో ట్రస్టు నుంచి సాయం చేసేవారు. దానికోసం ఆయన రోజుకు



గంటసేపు కేటాయించేవారు. అందులో ఎక్కువగా ఆసుపత్రి, స్కూళ్ల ఫీజులే ఎక్కువగా ఉండేవి. వాటిని ఎన్టీఆర్ ట్రస్టు నిర్వహకులే చెల్లించేవారు. నిరుపేదలైతే ఎన్టీఆర్ స్కూలు, కాలేజీలో ఉచితంగా సీట్లు ఇచ్చేవారు.

అలాగే ఆరెస్సెస్ కూడా కొన్ని దశాబ్దాల నుంచి, బాధితుల పక్షాన రంగంలోకి దిగుతోంది. చివరకు వరదలో కొట్టుకువచ్చే శవాలకు దహనస్కంసారాలు కూడా నిర్వహిస్తున్న మానవతా సంస్థ అది. అప్పటి దివిసీమ ఉప్పెన నుంచి మొన్నటి కరోనా వరకూ ఆరెస్సెస్ చేయని సేవలంటూ లేవు. బట్టలు, పుస్తకాలు, ఆహార సామాగ్రి అందించే అలవాటు సంఘ్‌కు కొన్ని దశాబ్దాల నుంచే ఉందన్న విషయం తెలిసిందే.

అసలు సమాజంలో పేరున్న ప్రముఖులు ఏర్పాటు చేసుకునే ట్రస్టులే, బాధితులకు కోట్లాదిరూపాయల సాయం చేస్తుంటాయి. చిన్నాచితకా రాజకీయ పార్టీ అధ్యక్షులు సైతం, తమ స్థాయిలో బాధితులకు సాయం ప్రకటిస్తుం టాయి.

కానీ లెక్కలేనన్ని మైనింగ్ కంపెనీలు, పవర్ ప్రాజెక్టులు, మీడియా సంస్థలతో వేలకోట్లకు ఎదిగిన జగన్ కుటుంబం మాత్రం ఇప్పటిదాకా ఏ సందర్భంలోనూ ఎర్ర యాగాణీ సాయం ప్రకటించకపోవడం విమర్శలకు గురవుతోంది. ఇటీవల బెజవాడ బాధితులకు కోటి రూపాయల సాయం ప్రకటించినప్పుడయితే, జగన్ శైలిపై విమర్శలు, వ్యంగ్యాస్త్రాలు వ్యక్తమయ్యాయి. అయితే జగన్ సీఎంగా ఉన్నప్పుడు బాధితులకు భారీ సాయం చేసినప్పటికీ, అది ప్రభుత్వ డబ్బు తప్ప, సొంతానిది కాదు కదా అన్న వ్యాఖ్యలు వినిపించాయి.

"దానితో అసలు ఏమీ ఇవ్వకపోయినా బాగుండేది. జగన్ స్థాయి వ్యక్తి కోటిరూపాయలు ప్రకటించి తన స్థాయి తక్కువ తనాన్ని బయటపెట్టుకోవడమే విమర్శలకు కారణమయింది. లక్ష కోట్ల ఆస్తులున్న జగన్, కోటిరూపాయలివ్వడమేమిటన్న అనవసర చర్చకు దారితీసింది. ఫలితంగా జగన్ కుటుంబం పిసినారి. తీసుకోవడమే తప్ప ఇవ్వడం తెలియదన్న వ్యాఖ్యలు మొదలయ్యాయి. ఈ చర్చకు తెరదించడం కోసమే ఆయన ఒక్కో బాధిత కుటుంబానికి కోటి రూపాయలివ్వాలని నిర్ణయించుకున్నట్లున్నార"ని వైకాపా సీనియర్ నేత ఒకరు వెల్లడించారు.

ఆరకంగా ఇప్పటివరకూ మృతి చెందిన 57 మంది వరదమృతులతోపాటు.. టీడీపీ దాడిలో చనిపోయారంటున్న 36 మంది మృతుల కుటుంబాల వద్దకు సతీసమేత ంగా వెళ్లి స్వయంగా చెక్కులు అందించాలని భావిస్తున్నారు. దానిద్వారా జగన్ విశాల హృదయాన్ని ప్రపంచానికి చాటుకోవాలన్నదే అసలు లక్ష్యమంటున్నారు.

# సీఎం చంద్రబాబు సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

- పార్టీ శ్రేణులు, అధికారులకు కృతజ్ఞతలు
- దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు
- మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర




విజయవాడ, మహానాడు:

అకాల వర్షాలతో కృష్ణానది, బుడమేరు నుంచి వచ్చిన వరద వల్ల విజయవాడ నగరం ముంపునకు గురైందని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ మేరకు మంత్రి మంగళవారం ఇక్కడి కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

- కలెక్టరేట్ కేంద్రంగా సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు నిర్విరామంగా ఫీల్డ్ విజిట్ చేస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలను భాగస్వామ్యం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలు ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజలు మరిచిపోరని అందుకు వారికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాం. వరదల్లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లా అతలాకుతలం అయిందని.. ముఖ్యమంత్రి సేవలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.
- 32 డివిజన్లలో వరదల వల్ల ప్రజలు నష్టపోగా, జక్కంపూడి, అంబాపురం వంటి ప్రాంతాల్లో కలుపుకొని 179 సచివాలయాల్లో టీం వర్క్ తో ముందుకు వెళ్లారు.
- ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ తొమ్మిది రోజుల్లోనే విజయవాడ నగరం సాధారణ స్థితికి చేరేలా కృషి చేశారు. బుడమేరుకు పడిన గండ్లను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ క్లోజ్ చేయడంలో చాలా అద్భుతంగా పనిచేశారు.
- మంత్రి లోకేష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంత్రి రామానాయుడు, నారాయణలు కూడా నిరంతరం పనిచేసారు.
- మంత్రి నారాయణ నిరంతరం పర్యవేక్షిస్తూ శానిటేషన్, వాటర్ సప్లై అందేలా, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, విద్యుత్ కనెక్షన్లు
- 100% కరెంటు ఇవ్వగలిగినందుకు వారి కృతజ్ఞతలు.
- కోటి 20 లక్షల ఫుడ్ ప్యాకెట్స్,, రేషన్ ను 2,40,000 మందికి సప్లై చేయాల్సి ఉండగా రెండు లక్షల 187 మందికి ఆరు రకాల వస్తువులతో సప్లై చేయగలిగామన్నారు.
- 150 బోట్లు, 24 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, 6 హెలికాప్టర్ల తో వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించగలిగారు.
- నూతన సాంకేతికతను అందుబాటులో తెచ్చి డ్రోన్స్ ద్వారా ఫుడ్ పాకెట్స్ మనుషులు వెళ్లలేని చోటుకు కూడా అందించాం.
- కనీవిని ఎరుగని రీతిలో సాంకేతికతను ఉపయోగించారు.
- ఇప్పటివరకు ప్రజలు, ఉద్యోగులు ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించి 270 కోట్లు విరాళాలుగా అందించినందుకు అభినందిస్తున్నాం.
- ఇలాంటి విపత్తులు అందరూ ఇన్వాల్వ్ కావటం మంచి పరిణామం.
- ముఖ్యమంత్రి వినాయక చవితిని కూడా విజయవాడ కలెక్టరేట్లో చేసుకోవటం ఆయన అంకితభావానికి నిదర్శనం
- సెంట్రల్ టీం రెండోసారి వస్తుంది.
- మంత్రులు, అధికారులు ఇందులో భాగస్వామ్యమైన వారందరికీ అభినందనలు.



బెజవాడ బాధితుల కోసం సీఎం చంద్రబాబు నాయుడుకు 10 లక్షల విరాళం అందిస్తున్న టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్. ఆయన తనయుడు రాజావర్ధన్




కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.3 కోట్లు విరాళం ఇచ్చారు. కియా ఇండియా సీఈఓ కబ్ డాంగ్ లీ, తమ ప్రతినిధులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడుకు విరాళం అందజేశారు.

# సేవలందించేందుకు ముందుకొచ్చిన ప్రైవేట్ మెడికల్ కాలేజీలు

- 5 ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలతో ఎన్టీఆర్ కలెక్టరేట్లో సమావేశమైన మంత్రులు నారాయణ, సత్యకుమార్ యాదవ్
- ఒక్కొక్క మెడికల్ కాలేజీ నుండి 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, పీజీ స్టూడెంట్లను పంపించేందుకు అంగీకారం
- వారం రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరాల్లో సేవలందించనున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు
- ఇప్పటికే ఒక్కొక్క మెడికల్ కాలేజీ నుండి 30 మంది చొప్పున వరద బాధిత ప్రాంతాల్లో సేవలు

విజయవాడ,మహానాడు:

వరద బాధిత ప్రాంతాల్లో స్పెషలిస్టు డాక్టర్ల సేవల్ని అందించేందుకు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ముందుకొచ్చాయి. ఇప్పటికే 30 మంది చొప్పున డాక్టర్లు, పీజీలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందిస్తుండగా అదనంగా మరో 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్లు, పీజీలను పంపించేందుకు అంగీకరించారు.

ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో మంగళవారం మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిర్వహించిన సమావేశంలో చిన్న అవుటుపల్లిలోని పిన్నమనేని సిద్దార్ధ, చిన్న కాకానిలోని కాటూరి, ఏలూరులోని ఆశ్రమ్, మంగళగిరిలోని ఎన్ ఆర్ ఐ, ఇబ్రహీంపట్నంలోని నిమ్రా మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతులు, ఆయా కాలేజీల ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు విజయవాడ సిద్ధార్ధ మెడికల్ కాలేజీ, గుంటూరు జిజిహెచ్ కాలేజీల సూపరింటెండెంట్లు కూడా పాల్గొన్నారు.

కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి నేతృత్వంలో జనరల్, పల్మనరీ, ఇఎన్‌టి, పిడియాట్రిక్స్, డెర్మటాలజీ కి చెందిన స్పెషలిస్టు డాక్టర్లు, పీజీలు, జనరల్ సర్జన్లతో కూడిన బృందాలు ప్రత్యేక వైద్య శిబిరాల్లో వరద బాధితుల కుటుంబాలకు 16 వార్డుల్లో వారం రోజుల పాటు సేవలందిస్తారు. ఒక్కో మెడికల్ కాలేజీకి రెండు వార్డులు చొప్పున కేటాయించారు. ఇప్పటికే కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు(సిహెచ్వోలు) వరద బాధిత ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఏయే ఆరోగ్య సమస్యలున్నాయో తెలుసుకునేందుకు సర్వే చేస్తున్నారు.

మరో వైపు నీటి నిల్వల కారణంగా దోమల లార్వాలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు యాంటీ లార్వా



ఆపరేషన్ కూడా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టింది. వరదలు ప్రారంభమైన నాటి నుండి ఉచిత వైద్య శిబిరాలు, 104 సంచార వాహనాల ద్వారా వైద్య సేవలతో పాటు ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లను కూడా వైద్య ఆరోగ్య శాఖ అందజేసింది. తాజాగా స్పెషలిస్టు డాక్టర్ల సేవల్ని కూడా అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో పాటు ప్రైవేట్ మెడికల్ కాలేజీల సేవల్ని కూడా వినియోగించుకోవాలని నిర్ణయించింది.

ఒక్కో ప్రైవేట్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న నర్సింగ్ కాలేజీల నుండి 25 మంది చొప్పున నర్సింగ్ విద్యార్థుల సేవల్ని కూడా వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. డాక్టర్లకు వీరు సహకరిస్తారు.

## వరద బాధితుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించాలి : మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ

వరద బాధితుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించేలా వైద్యులు సేవలందించాలని మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ ఈ సందర్భంగా కోరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా వైద్య సేవలందించేందుకు తామున్నామన్న భావన కల్పించాలన్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జక్కంపూడి, నున్న ప్రాంతాల్లో నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ డాక్టర్లు, స్పెషలిస్టులు సేవలందిస్తారని మంత్రి తెలిపారు. డాక్టర్లు స్వయంగా వారి దగ్గరికి వెళ్లి సేవలందిస్తే 75 శాతం మేర వారికి మానసికంగా స్వాంతన కలుగుతుందని, మిగతా 25 శాతం మందుల వల్ల ఉపశమనం కలుగుందని మంత్రి అన్నారు.

## వార్డుకో స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం : వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

5 ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుండి వచ్చే స్పెషలిస్టు డాక్టర్లు వార్డుకో బృందం చొప్పున సేవలందిస్తారని వైద్య సేవలందిస్తారని, దీన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లలో వార్డు సచివాలయానికొ ముగ్గురు స్పెషలిస్టులతో కూడిన బృందాలు సేవలందిస్తాయన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వరద బాధిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పూర్తి స్థాయిలో వైద్య సేవలందిస్తూ ముందుందన్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల స్పెషలస్టు డాక్టర్ల సేవల్ని అందించేందుకు యాజమాన్యాలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కాలేజీలు తమవంతు సామాజిక బాధ్యతగా వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించాలన్నారు. విపత్తులొచ్చినప్పుడు ప్రభుత్వ యంత్రాంగానికి ప్రైవేట్ యాజమాన్యాలు కూడా సహకరించాలన్నారు. సిహెచ్వోలు, ఎఎన్ ఎంలతో కూడిన బృందాలు ఇప్పటికే ఇంటింటి సర్వే చేస్తున్నాయని, ఈ సర్వే సమాచారం ఆధారంగా వైద్య శిబిరాల్లో స్పెషలిస్టు డాక్టర్లు చికిత్స అందిస్తారన్నారు.

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ మాట్లాడుతూ ఆటోల ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లు ఏయే శిబిరాల్లో అందుబాటులో ఉంటారనే సమాచారాన్ని ఆయా వార్డు సచివాలయాల్లో తెలియజేస్తామన్నారు. వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ నరసింహం, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టేట్ నోడలాఫీసర్ విజయలక్ష్మి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఒక్కో మెడికల్ కాలేజీకి రెండేసి వార్డులు

ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 60(వాంబే కాలనీ), వార్డు నంబరు 61( శాంతినగర్) లను, పిన్నమనేని సిద్ధార్ధ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 56 (చిట్టినగర్), వార్డు నంబరు 57(రాజరాజేశ్వరీ పేట), కాటూరి మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 58(అజిత్ సింగ్ నగర్), వార్డు నంబరు 59(సింగ్ నగర్), ఎన్ ఆర్ ఐ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 62(ప్రకాష్ నగర్), వార్డు నంబరు 63(రాజీవ్ నగర్), నిమ్రా మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 64(కండ్రిక), ఇబ్రహీంపట్నం, సిద్దార్ధ మెడికల్ కాలేజీకి వార్డు నంబరు 44(న్యూ జోజి నగర్), వార్డు నంబరు 45(రోటరీ నగర్), గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి వార్డులు 46, 47 (లంబాడీపేట), వార్డులు 54, 55 (వించిపేట) కేటాయించారు.

## ఉచిత వైద్య శిబిరాల్ని సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాల్ని , 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సందర్శించారు. వాంబే కాలనీ హెచ్ బ్లాక్, పైపుల రోడ్ లలోని ఉచిత వైద్య శిబిరాలు, ఎన్టీఆర్ సర్కిల్‌లో 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని సందర్శించిన మంత్రి ఉచిత వైద్య శిబిరాలకు ఏయే ఆరోగ్య సమస్యలతో వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయాసం, దగ్గు, ఫంగల్ ఇన్ఫెక్షన్, చర్మ సంబంధిత సమస్యలతో బాధితులు వస్తున్నారని డాక్టర్లు మంత్రికి వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 11, సెప్టెంబర్ 2024

## సర్కారును అప్రతిష్ఠపాలు చేసేందుకు వైసీపీ కుట్ర!

- **ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి ఇసుక బోట్లతో ప్లాన్**
- **కుట్ర వెనుక జగన్, సజ్జల, నందిగం, తలశిల**
- **పాత్రధారులతో పాటు సూత్రధారులను అరెస్ట్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్**

**మంగళగిరి, మహానాడు:** జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి ఇసుక బోట్లతో కుట్రపన్ని.. ప్రజల ధన, మాన ప్రాణాలు తీసి.. చట్టబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని వైసీపీ నేతలు ప్లాన్ చేశారని.. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. ఈ కుట్ర వెనుక జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురాంల ప్లాన్ ఉందని.. పాత్రధారులతో పాటు సూత్రధారులను కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

- వరదకు ముందురోజు ఉద్దండరాయుని పాలెంలో ఉన్న పడవలను కావాలనే ప్రకాశం బ్యారేజ్ వైపుకు తెచ్చి.. బ్యారేజ్ ను ఢీ కొనే విధంగా నిలబెట్టారు. ఆ బోట్లు సరిగ్గా బ్యారేజ్‌ను ఢీకొని ఉంటే.. దివిసీమ ఉప్పెన కంటే ప్రమాదం ఘోరంగా ఉండేది. వందల ఊర్లు వరద ఉధృతికి కొట్టుకుపోయేవి.
- దాదాపు 20 లక్ష ఎకరాల సాగును నాశనం చేసేందుకు కుట్ర చేశారు. వైసీపీ నేతల అధికార దాహానికి ప్రజల ప్రాణాలను బలిచేయాలని చూశారు. దీనిపై అధికారులు సీరియస్ గా దర్యాప్తు చేయాలి. దీన్ని దేశద్రోహ నేరంతో సమానంగా భావించి ప్రత్యేకంగా దర్యాప్తు చేయాలి. ఈ కుట్రపై డీజీపీ ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇంత విధ్వంసానికి కుట్ర చేసిన వారిని విడిచిపెట్టకూడదు.
- జగన్ గత ఐదేళ్ల పరిపాలన అంతా అరాచకం, అస్తవ్యస్తం. కుట్రలు కుతంత్రాలతోనే జగన్ పాలన సాగింది. ఆయన పాలన అంతా నేరపూరితమే. గతంలో అధికారంలోకి రావడానికి జగన్ ఎన్నో క్రిమినల్ ఆలోచనలు చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం బాబాయిని గొడ్డలి వేటుకు బలి చేశారు.. ఆ కేసును అడ్డుకునేందుకు సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టించారు.
- కోడి కత్తి కేసులో దళిత యువకున్ని బలిచేశారు.. ఐదేళ్లు శీను జైల్లో మగ్గటానికి జగన్ రెడ్డే కారణం. తునిలో రైలును దగ్ధం చేశారు.. ఇవి జగన్ రెడ్డి, సజ్జలకు తెలియకుండా జరగలేదు. అధికారం నిలబెట్టుకోవడానికి నానా గడ్డి తినేలా 2024 ఎన్నికల ముందు గులకరాయి డ్రామాకు తెరలేపారు.
- ఏదైనా చేసి అధికారం పొందాలని పన్నాగం పన్నారు. ఎప్పుడు లేని విధంగా రికార్డులను తగలబెట్టి.. తప్పుల



నుండి తప్పించుకోవాలని చూశారు. రాజకీయ లబ్ధీ కోసం పింఛన్ లు ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 33 మంది అవ్వాతాతల చావుకు కారణం అయ్యారు.
- ఈ క్రిమినల్ ఆలోచనలతోనే నేడు ప్రకాశం బ్యారేజ్ కు ఎసరు పెట్టాలని చూశారు. ప్రకాశం బ్యారేజ్ ను ఢీకొట్టిన పడవలకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంపై దాడి చేయించడానికి వెనుకాడని వ్యక్తి బ్యారేజ్‌పై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారు?
- నేడు వరద బాధితులకు చంద్రబాబు ఆపన్న హస్తం ఇచ్చి ఆదుకున్నారు.. బురదలో తిరిగి ఆయన బాధితులకు భరోసా కల్పించారు. జగన్ అధికారంలో ఉంటే అల్లాడే వాళ్లమని బాధితులే అంటున్నారు. ముద్రగడ పద్మనాభంను కులం మార్చుకునేలా చేసిన ఘనత జగన్ రెడ్డిదే.
- ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి కుట్ర పన్నిన మాజీ ఎంపీ నందిగం సురేష్ కటకటాల్లో ఉంటే... జగన్ వెళ్లి ఆయన్ను రామర్శించాలనుకోవడం సిగ్గుచేటు.. సరేష్‌ను పరామర్శించడంపై జగన్ మరోసారి పునరాలోచించాలి.
- ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టిన వ్యక్తులు మున్ముందు ఏదైనా చేయవచ్చు. అధికారులు, ప్రజలు వారి కుట్ర పూరితమైన ఆలోచనలపై అప్రమత్తంగా ఉండాలి. పోలీసుల రిమాండ్ రిపోర్టులో కూడా ఇది కుట్ర అని.. ఇసుక పడవలు ఢీ కొన్నదాని వెనుక ఎవరు ఉన్నా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

## వరద బాధితులకు బీజేపీ అండ

**విజయవాడ,మహానాడు:** వరదల్లో ఇబ్బంది పడుతున్న అజిత్ సింగ్ నగర్ వడ్డెర కాలనీ వాసులకు బిజెపి ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ నిర్వహించారు. అమెరికా దేశంలో కాలిఫోర్నియాలో స్థిరపడిన అమర్నాథ్ రెడ్డి విజయవాడలో వరద బాధితుల కోసం సహకారం అందించాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ సూచనలు మేరకు అజిత్ సింగ్ నగర్ వడ్డెర కాలనీ వాసులకు.. చీర, లుంగీ, టవల్, దుప్పటిలతో కూడిన 200 కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం మాట్లాడుతూ వరద వల్ల సర్వం కోల్పోయారు.దాతల దాతృత్వంతో కొంత ఉపశమనం కలిగించే విధంగా సహకారం చేస్తున్నాం అన్నారు. అమర్నాథ్ రెడ్డి, మధుకర్ జీ చేతులు మీదుగా కిట్లు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, మువ్వల వెంకట సుబ్బయ్య,కిలారు దిలీప్, బొమ్మ దేవర రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- **టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

**దర్శి, మహానాడు:** ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, దేవుడి కరుణ ప్రజా సంక్షేమం కోసం పనిచేసే పాలకులకూ ఉండాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పట్టణం పూట్టబజార్ 12 వార్డులో మంగళవారం శ్రీ నిదానం పాటి అమ్మవారి ఏడో వార్షికోత్సవం పి.ఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె వినాయకుడి విగ్రహం వద్ద లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారాపూసెట్టి పాపారావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి, మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు.



అలాగే తుపాను బాధితులకు అండగా ఉంటూ దాతృత్వం ప్రదర్శిస్తున్న దర్శి ప్రాంత అన్ని వర్గాలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జన్మదినోత్సవాలను పురస్కరించుకుని విరాళాలు

**మంగళగిరి,మహానాడు** మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం గోపాలపురం నియోజకవర్గం, ద్వారకా తిరుమల మండలం, మారంపల్లి గ్రామానికి చెందిన చిలుకూరి శ్రీనివాసరావు, సునీత దంపతుల కుమారుడు భానుతేజ 16వ పుట్టినరోజు సందర్భంగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి తన జన్మదిన సందర్భంగా రూ. 5వేలను విరాళంగా ప్రకటించారు. చెక్కును రామయ్యకి అందించారు.

సత్యసాయి జిల్లా, కదిరి నియోజకవర్గం, నల్లచెరువు గ్రామానికి చెందిన జీఎం చలపతి నాయుడు కుమార్తె భావన తన 17వ జన్మదినాన్ని పురస్కరించుకుని రూ.10 వేలను సీఎం సహాయ నిధికి వర్ల రామయ్యకి అందించారు.



ఈ సందర్భంగా రామయ్య ఇరువురు కుటుంబాలను అభినందించారు. భానుతేజకు, జిఎం భావనలకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాను తేజ కుటుంబ సభ్యులు శ్రీనివాసరావు, సునీత, మోక్షశ్రీ, జిఎం భావన కుటుంబ సభ్యులు చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పడవల వెనుక ఉన్న పెద్దలు దేశద్రోహులే...

- **దేగల ప్రభాకర్**

**గుంటూరు, మహానాడు:** భయంకరమైన కరువు వలసలను నివారించి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలతో పాటు గోదావరి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో సాగు తాగునీరు అందించాలన్న సదుద్దేశంతో ప్రకాశం బ్యారేజీ నిర్మించారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. 20 లక్షల ఎకరాలకు సాగునీరు లక్షలాదిమంది ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఈ ప్రాజెక్టును ధ్వంసం చేయడానికి కుట్ర చేసిన వారిని దేశద్రోహులు కాక ఇంకేమనాలి అని మండిపడ్డారు. గుంటనక్కలు ఏ విధంగా అవకాశం కోసం వేచి చూస్తాయో అదేవిధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 2న ప్రకాశం బ్యారేజీ కి వరద వచ్చిన సమయంలో 5 భారీ పడవలను బ్యారేజీ మీదకు వదిలి నాశనం



చేసేందుకు వైసిపి కుట్ర చేసిందని ఆరోపించారు. ఈ కేసులో నిందితుల ఎంతటి వారైనా శిక్ష తప్పదన్నారు.

## జేఆర్ సిల్క్ శారీస్ విరాళం 15 లక్షలు

**విజయవాడ,మహానాడు:** వరద విలయానికి అతలాకుతలమైన విజయవాడ



ప్రజలకు చేయూత ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన జేఆర్ సిల్క్ శారీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత జింకా రామాంజనేయులు రూ.15 లక్షలు విరాళంగా అందచేశారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమ క్షంలో రామాంజనేయులు మంగళవారం విజయవాడలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెక్కును అందజేశారు. కష్టాల్లో ఉన్న సాటివారికి సాయం చేయడానికి ముందుకొచ్చిన రామాంజనేయులును సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ అభినందించారు.

రామాంజనేయులును ఆదర్శంగా తీసుకుని వరద బాధి తులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## కాలువ గట్ల ఆక్రమణలపై దృష్టి సారించాలి

- **ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు**

**ఉండి,మహానాడు:** కాలువ గట్లను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పరచుకున్న వారికి ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, ఇళ్ల స్థలాలిచ్చి గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని రఘు రామ కృష్ణంరాజు కోరారు. కాలువ గట్లను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పరచుకున్న వారికి గతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు నుంచి ఆరు లక్షలకు మించి ఇళ్లను నిర్మించలేదు.

తాను టిడ్కో ఇళ్ల గురించి చెప్పడం లేదన్న ఆయన, కాలువ గట్లపై ఇంటి స్థలం లేకనే బ్రతుకుతెరువు కోసమే వారు నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. అటువంటి వారికి త్వరితగతిన ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించి, ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే ఆక్రమణలను తొలగించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. కాలువగట్లను కాపాడుకోలేక పోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

కిలోమీటర్ కాలువ గట్టు పై 100 మీటర్లు కబ్జా చేసినా కూడా, పూడిక తీయడానికి యంత్రాలతో కూడిన వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. మనుషులు వెళ్లి పూడిక తీయలేరని, దీనితో చాలా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.

ఉండి నియోజకవర్గ పరిధిలో నేను ఓట్ల కోసమే కాకుండా, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, కాలువ గట్లపై నివాసాలు ఏర్పరచుకున్న వారికి నచ్చచెప్పి ఖాళీ చేయించడం జరిగిందన్నారు.

మూడు నెలల్లో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలని, ఆ మూడు నెలల పాటు అద్దె తానే చెల్లిస్తానని చెప్పడం జరిగిందన్నారు. గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా 70 వేలకు తగ్గకుండా అందజేయాలని కోరారు.

ఈ మొత్తం రెండున్నర లక్షల రూపాయలవుతుందని, ఎలాగో వారు డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా ఉండడంతో తక్కువ వడ్డీకే రుణం లభిస్తుందన్నారు. ఎవరికైనా సొంత ఇల్లు అనేది ఒక కల అని, సొంత ఇంట్లోకి వారు త్వరగా అడుగుపెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

కొన్నిచోట్లలో చెరువులతో పాటు, కాలువ గట్లు, డ్రైనేజ్ గట్లను కబ్జా చేసి నివాసాలను ఏర్పాటు చేసుకున్నారని, దీనివల్ల భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందన్నారు. వరద సహాయక కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చక్కబెట్టిన తర్వాత ఆయన్ని కలిసి బలహీనవర్గాల గృహ సముదాయం గురించి చర్చిస్తానని తెలిపారు. అలాగే సంబంధిత శాఖామంత్రి తో కూడా ఈ విషయంపై చర్చించి, ఉండి నియోజకవర్గ పరిధిలో వీలైనంత త్వరగా బలహీన వర్గ గృహ నిర్మాణ సముదాయాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటానని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.

**400 నుంచి 600 ఎకరాల్లో పంట నష్టం...**
**400 మందికి పునరావాస కేంద్రం ఏర్పాటు**



ఉండి నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో 400 నుంచి 600 ఎకరాలలో పంట నష్టం జరిగిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

పంట నష్టంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు, వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి సత్వరమే పంటకు నష్టపరిహారాన్ని అందజేసే విధంగా చొరవ తీసు కోవడం జరిగిందన్నారు. గుమ్మలూరు, సిద్దాపురం, చిన్న మిల్లిపాడు, ఆకివీడులోని సమతా నగర్ లో కొంతమేర ముంపుకు గురైనట్టు రఘురామకృష్ణం రాజు తెలిపారు.

గ్రామాల్లోకి నీరు పెద్దగా రాలేదని, వచ్చిన ప్రాంతంలో 400 మందిని పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. వారికి భోజన సదుపాయాలన్నీ తన పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల కొనుగోలు పెద్ద ఎత్తున అవినీతి జరిగిన మాట నిజమేనని ఒక ప్రశ్నకు సమాధానం రఘురామకృష్ణం రాజు అంగీకరించారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. గంజాయి వల్ల బహిరంగ ప్రదేశాలలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన, గంజాయి సరఫరాను అరికట్టే విధంగా జిల్లా ఎస్పీతో పాటు, డీఎస్పీతో తరచూ మాట్లాడుతూనే ఉన్నట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 11, సెప్టెంబర్ 2024






## 10 ప్రపంచ రికార్డులు సాధించిన ఎంఆర్ఆర్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ విద్యార్థులు

- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అకాడమీ డైరెక్టర్ మెండెం రమేష్

**మహబూబ్ నగర్, మహానాడు:**

తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జడ్చర్ల గ్రామానికి చెందిన గుజ్జరి పరిమళ, గుజ్జరి ప్రహ్లాద్ చంద్ర ఇద్దరు విద్యార్థులు నాట్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి వారణాసిలోని కాశీ విశ్వనాథ్ సన్నిధిలో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో పాల్గొని ఏకంగా 10 ప్రపంచ రికార్డులను సాధించారు. గుజ్జరి పరిమళ 9వ తరగతి చదువుతుండగా, గుజ్జరి ప్రహ్లాద్ చంద్ర ఐదవ తరగతి చదువుతున్నాడు. ఇప్పటి



వరకు పరిమళ 100కు పైగా ప్రదర్శనలు ఇవ్వగా, ప్రహ్లాద్ చంద్ర 50కు పైగా ప్రదర్శనలు ఇచ్చినట్లు ఎంఆర్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ డైరెక్టర్ మెండెం రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ ఇద్దరు విద్యార్థులు ఎంఆర్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీలో శిక్షణ పొందారని, గతంలో ఎంఆర్ఆర్ ఇన్స్టిట్యూట్ లో సింగర్ మంగ్లీ, రోహిణి, కార్తిక, సాయి వేదాంష్ లు కూడా శిక్షణ పొందాలని తెలిపారు. సెప్టెంబర్ 1న వారణాసిలోని కాశి విశ్వనాథ్ సన్నిధిలో జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మా విద్యార్థులు ఏకంగా 10 ప్రపంచ రికార్డుల సర్టిఫికెట్లు సాధించడం సంతోషంగా ఉందన్నారు.

ముందు రోజు ఆగస్టు 31న బి హెచ్ యు ఆడిటోరియంలో జరిగిన నాట్య ప్రదర్శనలో పాల్గొని పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు ప్రశంసలు పొందారన్నారు. ఎంఆర్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ జడ్చర్లతో పాటు మహబూబ్ నగర్, హైదరాబాద్, మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్లలో ఎన్నో బ్రాంచ్ లు ఉన్నాయన్నారు. మా అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని, వారికి ఎన్నో మంచి అవకాశాలు వస్తున్నాయని డాక్టర్ మెండెం రమేష్ తెలిపారు. ఉత్తమ ప్రదర్శనలకు గాను గుజ్జరి పరిమ లకు నాట్య మయూరి, నాట్య కుసుమం, శవనంది, ఉత్తమ నర్తకి అవార్డు, ఉగాది పురస్కారం, అయోధ్య రాముని పురస్కారం, యువ నర్తకి అవార్డుతో పాటు ప్రపంచ రికార్డులు వచ్చాయని తెలిపారు. గుజ్జరి ప్రహ్లాద్ చంద్ర కు యువ గాయకుడు, ఉత్తమ నవ గాయకుడు, ఉగాది పురస్కారం, అయోధ్య రాముడి పురస్కారం వంటి ఎన్నో పురస్కారాలు వచ్చాయన్నారు. అటు తెలంగాణ ఇటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రపంచస్థాయి రికార్డులు సాధించిన గుజ్జరి పరిమళ, గుజ్జరి ప్రహ్లాద్ చంద్రలకు తమ ఇన్స్టిట్యూట్ తరఫున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని, వారి వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులు గుజ్జరి సుధాకర్, గుజ్జరి మాధవి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

డాన్స్ మరియు మ్యూజిక్ నేర్చుకోవాలని అభిలాష గలవారు ఎంఆర్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ మరియు డాన్స్ అకాడమీను సంప్రదించాలని డాక్టర్ మెండం రమేష్ తెలిపారు. వివరాలకు 9030100469 ఫోన్ నంబర్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకోవచ్చు అన్నారు.

## ఎల్లవేళలా మహిళల పక్షానే బీజేపీ

- రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతకరం
- ఖండించిన మహిళా మోర్చా

**గుంటూరు, మహానాడు:**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ డల్లాస్ యూఎస్ఏ లో భారతీయ మహిళల గురించి భారతీయ జనతా పార్టీ చిన్నచూపు చూస్తోంది... వాళ్ళు కేవలం వంటింటికే పరిమితమై ఉండాలని.. వాళ్ళ కలలు, ఆశయాలు సాకారం చేసుకోవడానికి వీల్లేదనే తప్పుడు వ్యాఖ్యలు చేశారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మహిళా నేతలు మండిపడ్డారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక యోగి భవన్ ప్రాంగణంలో గుంటూరు మహిళా మోర్చా ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు.




మహిళా మోర్చ అధ్యక్షురాలు నడ్డి నాగమల్లేశ్వరి మాట్లాడుతూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, భారతీయ జనతా పార్టీ మహిళల కోసం చేస్తున్న ఎన్నో కార్యక్రమాలను వివరించారు. బేటీ బచావో బేటి పడావో, స్వచ్ఛభారత్ అభియాన్, మహిళల స్వాభిమానాన్ని కాపాడేలా మరుగుదొడ్లను నిర్మించడం, జనధన్ వంటి కార్యక్రమాలు బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని అన్నారు. బీజేపీ ఎప్పుడూ మహిళల పక్షానే ఉంటుందని, మహిళల అభివృద్ధి దేశాభివృద్ధిగా భావిస్తోందని ఆదర్శ ప్రధానమంత్రి మోడీ అన్నారన్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

మహిళా మోర్చా కోశాధికారి డాక్టర్ స్రవంతి సిహెచ్ మాట్లాడుతూ నిజంగా మహిళలు వంటింటికే పరిమితం కావాలి అని అనుకుంటే ఎందుకు 33% రిజర్వేషన్ని మోడీ తీసుకువస్తారని ఘాటుగా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీవీ విరాళం రూ.25 లక్షలు!

- 40 క్వింటాళ్ళ బియ్యం, కందిపప్పు, పామాయిల్ సేకరణ

**బొల్లాపల్లి, మహానాడు:**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ నాయకుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వం కోల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు తన శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ. 25 లక్షలుసాయం అందిస్తామన్నారు. త్వరలోనే సీఎం చంద్రబాబును కలిసి ఈ ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో సీఎం సహాయ నిధికి అందిస్తామని వెల్లడించారు.



### బొల్లాపల్లి మండల నేతల విరాళాల సేకరణ

పార్టీ బొల్లాపల్లి మండల నాయకులు విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. ఆ సరుకుల వాహనాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహనాలను విజయవాడకు పంపించారు. బొల్లాపల్లి, మూగ చింతలపాలెం, మాలపాడు, గంగులపాలెం గ్రామాల నుంచి విరాళాలు సేకరించి బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. 40 క్వింటాళ్ల బియ్యం, కంది పప్పు, పామాయిల్ను బాధితుల కోసం పంపారన్నారని జీవీ తెలిపారు.

విరాళాలు సేకరించిన బొల్లాపల్లి కోటేశ్వరరావు, సుభాని, జానీబాషా, మన్నెయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, షేక్ మౌలాలి, రంగయ్య, తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరెకట్ల వాసుదేవరెడ్డి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిశెట్టి రంగయ్య, హనుమా నాయక్, బా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, రామచంద్రయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం.. నిందితుడి అరెస్ట్

**దర్శి, మహానాడు:**

మారెళ్ళకు చెందిన ఓ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేసి, గర్భవతిని చేసిన కేసులో నిందితుడు శ్రీరామ్ జాన్ హైడ్ (చెర్రీ)ని అరెస్ట్ చేసినట్టు దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. గత నెల 20న బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదుచేశారని, అప్పటినుంచి నిందితుడు తప్పించుకొని తిరుగుతుండగా సోమవారం అరెస్ట్ చేసినట్టు వివరించారు.




## వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయి...

- ఎమ్మెల్యే బొజ్జల

**విజయవాడ, మహానాడు:**


బుడమేరు వరదలకు విజయవాడతోపాటు లోతట్టు ప్రాంతాల్లోని వేలాది కుటుంబాలు కట్టుబట్టలతో వీధిన పడ్డాయని శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని ఆదుకోవాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు..

- భారీ వర్షాలు, వరద వల్ల విజయవాడ ప్రజలు తీవ్రంగా దెబ్బతిన్నారు..
- ఈ నేపథ్యంలో ప్రజల కోసం అహర్నిశలు, అనుక్షణం పరితపిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు..
- ప్రభుత్వ సాయానికి తోడుగా పెద్ద మనసు చేసుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పలువురు మంగళవారం సీఎంని కలిసి విరాళాలు అందజేశారు.
- విష్ణు కెమికల్స్ ఇండస్ట్రీవారు రూ.25 లక్షలు విరాళం ఇచ్చారు..
- నా స్నేహితుడికి చెందిన రేజ్ పవర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు డొనేట్ చేశారు..
- వరద సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది..
- ప్రతి ఎమ్మెల్యేకు ఒక డివిజన్ బాధ్యతలు అప్పగించింది..
- నేను 64వ డివిజన్లో సహాయక చర్యలు, శానిటేషన్, నిత్యావసర వస్తువుల సరఫరా వంటి పనులు పర్యవేక్షించా...
- ప్రభుత్వం ప్రజల కోసం ఇంత చేస్తుంటే గత ప్రభుత్వ నాయకులు పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు..
- గతంలో వరదలు వస్తే ఏరియల్ సర్వే నిర్వహించి



ఇంటికి వెళ్ళిపోయిన పరిస్థితులు..

- కానీ, ఇప్పుడు విజయవాడ కలెక్టరేట్నే కార్యాలయంగా చేసుకుని సీఎం చంద్రబాబు 10 రోజులుగా పరిపాలన సాగిస్తున్నారు..
- ప్రతి నిమిషం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు.
- నా భార్య, అమ్మ కూడా వరద బాధితుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నారు..
- ఇప్పటికే మా అమ్మ రెండు వేల చీరలు పంచి పెట్టారు..
- శ్రీకాళహస్తి ఇండస్ట్రీస్ తరఫున రూ.1.3 కోట్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరఫున రూ.25 లక్షలు అందించారు..
- అలాగే, శ్రీకాళహస్తి హోటల్స్ అసోసియేషన్ కూడా విరాళం అందించనుంది..
- చంద్రబాబు ఒక విజనరీ లీడర్..
- ఈ విపత్తు సమయంలో మేము సైతం అంటూ ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి నా సెల్యూట్..





## ఇంకా వరద నీటిలోనే పాల ఫ్యాక్టరీ!

- సుమారు రూ. 100 కోట్లు నష్టం

**విజయవాడ, మహానాడు:**

స్థానిక విజయ డెయిరీ పాల ఫ్యాక్టరీ ఇంకా వరద నీటిలోనే నానుతోంది. దీంతో సుమారు వంద కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అంచనా వేస్తున్నారు.

వారం కింద ఐదు అడుగుల ఉన్న నీరు మంగళవారానికి రెండు అడుగులకు తగ్గింది. ఈ ఫ్యాక్టరీ నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో ఉంది. డెయిరీ లో పాలు, పెరుగు, బటర్ ప్రాసెసింగ్ యూనిట్లు పాడైపోయినట్టు సిబ్బంది తెలిపారు. భారీగా ఉత్పత్తి అయిన పాలు, పెరుగు, బట్టర్ మిల్క్ పాడైపోయాని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫ్యాక్టరీ నుంచి రోజుకు నాలుగు లక్షల పాలు ఉత్పత్తి జరిగేదని, 2 లక్షల పాలు విరవల్లి నుంచి జరిగేదని వారు తెలిపారు.

ఫ్యాక్టరీకి వరద నీరు రావడంతో 6 లక్షలు విరవల్లి నుంచే ఉత్పత్తి జరుగుతుందన్నారు. అయితే, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలను విరవల్లి నుంచి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. కాగా, యంత్రాలకు సిబ్బంది మరమ్మతు చేస్తోందని యాజమాన్యం తెలిపింది. గత వారం రోజుల నుంచి కరెంట్ లేదని, వరద వల్ల 600 మంది ఉపాధి కోల్పోయారని ఫ్యాక్టరీ ప్రతినిధులు చెప్పారు.

## విద్యుత్ ఉద్యోగుల దాతృత్వం

- ఒక రోజు వేతనం రూ. 10,61,81,614 విరాళం
- మంత్రి గొట్టిపాటి వెల్లడి

**విజయవాడ, మహానాడు:**

నగరంలో పది రోజులుగా వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ బాధితులకు అండగా ఉంటూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ఈమేరకు ఆయన ఎన్టీఆర్ కలెక్టరేట్లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... రాత్రింబవళ్ళు అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తూనే తమ సేవలు అందిస్తున్నారు. 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరించారు. అంతేకాకుండా విద్యుత్ ఉద్యోగులు ఒకరోజు జీతం 10 కోట్ల 61 లక్షల 18 వేల 694 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు... ఇది శుభపరిణామం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది.

ఏపీ విద్యుత్ జేఏసీ చైర్మన్ సాన కృష్ణయ్య మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగులకు మొదటి నుంచి ముఖ్యమంత్రి ఎంతో సహకరిస్తున్నారు. విభజన సమయంలో కూడా



విద్యుత్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి సహకారం మరువలేనిది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఉద్యోగులు అండగా నిలబడాలని ఆయన కోరారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 11, సెప్టెంబర్ 2024

# మాటల్లో చెప్పలేనంత నష్టం!

◆ **ఎమ్మెల్యే సోమిరెడ్డి**



**విజయవాడ, మహానాడు:**
రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద వల్ల సంభవించిన నష్టం మాటల్లో చెప్పలేం.. ఇది వర్ణనాతీతమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... ప్రతిరోజు 40-45 సెం.మీ వర్షపాతం నమోదైన పరిస్థితి.. చరిత్రలో మునుపెప్పుడూ ఇంతటి విపత్తు సంక్షోభాన్ని చూడలేదు. ఈ నేపథ్యంలో మనసున్న వారందరూ సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు.. వారికి తోచిన విధంగా విరాళాలు అందిస్తున్నారు.. సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన ఆయిల్ కంపెనీల తరఫున మంగళవారం రూ.2.97 కోట్లు విరాళాల చెక్కులను సీఎం చంద్రబాబుకు అందజేశాం.. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఉన్న దాతలు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి..



**వినుకొండ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం వినుకొండ శాసనసభ్యుడు జీవి ఆంజనేయులు భార్య, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.**

## టీడీపీ - వైసీపీ వర్గాల మధ్య ఉద్రిక్తత!

◆ **వెనుదిరిగిన మాజీ ఎమ్మెల్యే నంబూరి**

**అమరావతి, మహానాడు:**
పల్నాడు జిల్లా, అమరావతి మండలం, 14వ మైలు వద్ద తెలుగుదేశం పార్టీ(టీడీపీ) - వైసీపీ వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ముంపు ప్రాంతాల్లో పర్యటించేందుకు మంగళవారం బయలుదేరిన వైసీపీకి చెందిన పెదకూరపాడు మాజీ శాసన సభ్యుడు నంబూరు శంకర్రావు ను టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. అధికారం ఉన్నప్పుడు రైతులు గోడు పట్టని వైసీపీ నేతలు వరదలను రాజకీయానికి వాడుకోవాలని చూడడం సమంజసం కాదని... గో



బ్యాక్ నంబూరి అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరువర్గాలకు సర్దిచెప్పారు. చివరకు నంబూరు శంకర్రావు వెనుతిరిగి వెళ్ళడంతో ప్రశాంతత నెలకొంది.

## నిరాటంకంగా సరుకుల పంపిణీ

◆ **ఎమ్మెల్యే కొలికపూడి**

**విజయవాడ, మహానాడు:**
ఒక పక్క ప్రభుత్వం నష్టపరిహారాన్ని అంచనా వేస్తునే మరోపక్క ఇంటింటికీ నిత్యావసర సరుకుల పంపిణీ కొనసాగిస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి



శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం విజయవాడ రూరల్ మండలం, అంబాపురంలో పర్యటించారు. వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ స్వయంగా తలపై మోసుకుంటూ వెళ్లి సరుకులను పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బాధితులందరికీ వస్తువులు అందేవిధంగా ప్రభుత్వం ఎమ్మెల్యేలను, ఐఏఎస్ స్థాయి అధికారులను నియమించి పర్యవేక్షిస్తోందని తెలిపారు.



**టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుడు కోడూరి అఖిల్, యువ నాయకులు వల్లూరి కిరణ్, హాజీ హసన్ భాషా, తదితరులు పాల్గొన్నారు.**



## చుక్కనీరు కూడా నిలవకుండా చర్యలు

◆ **ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**విజయవాడ, మహానాడు:**
నగరంలో ముంపుబారిన పడిన ప్రాంతాల్లో ఎక్కడా చుక్కనీరు కూడా నిలవకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆ మేరకే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే 45వ డివిజన్ పరిధిలో సహాయక చర్యలు, పారిశుద్ధ్య పనులను మంగళవారం పర్యవేక్షించారు.

సాధారణ ప్రజల నుంచి వ్యాపారవేత్తల వరకు సర్వం కోల్పోయిన వారిని ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం నిశితంగా అధ్యయనం చేస్తోందన్నారు. 45వ డివి జన్‌లో సహాయ కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులైన మంత్రి అచ్చెన్నా యుడు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి సితార కూడలి, కబేళా సెంటర్, చనుమోలు వెంకట్రావు పైవంతెన వద్ద ఔట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బుడమేరు ప్రవాహం తగ్గిందని, వరద ముంపునకు గురైన పలు ప్రాంతాలు తేరుకుంటు న్నాయన్నారు. ఇళ్ళల్లోని వరద, బురద, ఇసుక మేటలు, వ్యర్థాలను త్వరితగతిన తొలగించేలా అగ్నిమాపక శాఖ, పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చామని తెలిపారు. బ్లీచింగ్, సున్నం చల్లించడంతో పాటు దోమల నివారణకు రసాయన మందులు పిచికారీ చేయిస్తున్నామన్నారు.

## పోరాట స్ఫూర్తిని చాటిన చాకలి ఐలమ్మ

● **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:**
ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీర వనిత చాకలి ఐలమ్మ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ



ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లేశ్వరావు, కిరణ్, పూర్ణ, లక్ష్మయ్య, మల్లె ఈశ్వరావు, వేములకొండ శ్రీనివాస్, చంద్రగిరి బాబు, అంజయ్య, మురళి, కరీమున్, వీరయ్య, నాగరాజు, దళవాయి కిషోర్, మొవ్వ వేణు, గుర్రం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 'విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి'

**గుంటూరు, మహానాడు:**
విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం సెయిల్‌లో విలీనం చేయాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే విధంగా ప్రయత్నం చేయాలని, ప్రైవేటీకరణ విధా నాలు విడనాడాలని అఖిలభారత కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ కమిటీల పిలుపు మేరకు మంగళవారం గుంటూరులోని శంకర్ విలాస్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు




వెలుగురి రాధాకృష్ణమూర్తి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి, ఎఐకెయస్ జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఏపీ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కూరపాటి కోటయ్య పాల్గొన్నారు.



**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడలో వరద ముంపునకు గురైన వాంబే కాలనీ 60 వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి పర్యటించి, వరద సహాయ కార్యక్రమాలు పరిశీలించి బాధితులకు నిత్యావసర సరుకులు అందజేసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆశిస్ లాల్, తదితరులు పాల్గొన్నారు.**






**వినుకొండ పట్టణం శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శాసన సభ్యుడు జీవి ఆంజనేయులు, భార్య గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.**

## గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు, మహానాడు:**
గుంటూరు పశ్చిమలో గణనాథులను దర్శించుకొని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూజలు చేశారు. వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు నియోజక



వర్గంలోని శ్రీనివాసరావు పేట 6, 9వ లైన్ అచ్చయ డాబా సెంటర్, ఏటి అగ్రహారం 10 & 12వ లైన్, నల్లకుంట 6వ లైన్, మారుతీ నగర్ మెయిన్ రోడ్డు, సాయిబాబా రోడ్డు నార్నే టవర్స్, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, అరండల్ పేట 18వ లైన్, లిటిల్ ఫ్లవర్ స్కూల్‌తోపాటు పలు డివిజన్‌లలో మండపాలను ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్తంభాల గరువు మెయిన్ రోడ్డు వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘాల ఐక్య వేదిక రూ.50 వేల విరాళం

**సత్తెనపల్లి,మహానాడు:**
ఆర్య వైశ్య సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఆర్య వైశ్య నాయకులు ఆధ్వర్యంలో వరద బాధితులకు రూ. 50 వేలు విరాళం ప్రకటించారు. ఆ డీడీని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకి మంగళ వారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాస రావు, దివ్వెల శ్రీనివాసరావు, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వర రావు, నాయకులు దేవరపల్లి కాశీ, బాలనాగు శివ కోటేశ్వరరావు, కాకరపర్తి సుబ్రమణ్యం, అన్నం బాల సుబ్రమణ్యం, పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
7
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 11, సెప్టెంబర్ 2024



## జగన్ రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలి

● టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి

విశాఖపట్నం, మహానాడు:

జగన్ రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇబ్బందులు వస్తున్నా కూడా వాటిని అధిగమించి సీఎం చంద్రబాబు పరిపాలన అందిస్తున్నారని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడును జైలులో పెట్టి ఏడాది పూర్తి అయింది.

జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులకు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. బుడమేరు పరిస్థితి తెలియని జగన్మోహన్ రెడ్డి రోజుకో అబద్ధం ఆడుతున్నారు... ప్రభుత్వం వలనే విజయవాడ కు వరదలు వచ్చాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సీఎం చంద్రబాబుకు ఏడు పదులు వయస్సు లోను విజయవాడ వరదలు ప్రాంతాలను పర్యటిస్తూ సహాయక చర్యలు పరిశీలించారని తెలిపారు. ఇవే వరదలు జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు వస్తే ఏరియల్ సర్వే చేసి మామా అనిపించేవారు అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి విజయవాడలో రెండు ప్రాంతంలో పర్యటించి ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను చూసి జగన్ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. విజయవాడ పట్టణాన్ని ముంచాలని వైసీపీ నాయకులు ప్రయత్నం చేశారు, ప్రభుత్వం విఫలమైందని చూపించాలని అనుకున్నారు. వ్యూహం బెడిసికొట్టిందన్నారు.

వైసీపీని ప్రజలు గుర్తించాలంటే ఇప్పటికైనా వైసీపీ నాయకులు మారాలి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి సీఎం చంద్రబాబు ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఉత్తరాంధ్రలోని ఉన్న సమస్యలు పరిష్కరిస్తాం.. సీఎం చంద్రబాబు నాయుడు కు ప్రజలు ఆశీస్సులు, సహకారాలు అందించాలన్నారు. విలేఖర్ల సమావేశంలో కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణ, విల్లూరి భాస్కర రావు, మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, విల్లూరి చక్రవర్తి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని మోహన్ రావు, తదితరులు ఉన్నారు.

## వరద బాధితులకు భారీగా నిత్యావసరాలు

విజయవాడ, మహానాడు:

విజయవాడ వరద బాధితులను ఆదుకోవటం కోసం ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపుతో దాతలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. భారీగా నిత్యవసరాలు,దుప్పట్లు,చీరలు దాతలు ఎమ్మెల్యే కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావటం అభినందనీయమన్నారు. 15 లక్షల రూపాయల నిత్యావసరాలను, దాదాపు 2000 కుటుంబాలకు అందేటట్లు, వీటిని ఒక కిట్ల మాదిరిగా తయారు చేసి బుధవారం విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేస్తారన్నారు.



### విరాళాలు

శివలీల – 100 దుప్పట్లు,100 చీరలు
పంచుమర్తి అనురాధ – 100 దుప్పట్లు
రత్న – 100 దుప్పట్లు,100 చీరలు
ఉప్పుటూరి శ్రీనివాస్ 100 దుప్పట్లు,100 చీరలు
కందిమళ్ల స్వప్న – 100 దుప్పట్లు
గంటా మౌలిక – 100 దుప్పట్లు
శాకాంబరీ హైట్స్ నివాసులు–150 నిత్యావసర సరుకులు కిట్లు
ఆర్ ఆర్ ఎస్టేట్ – 100 నిత్యావసర సరుకులు కిట్లు
సుధాకర్ రెడ్డి అండ్ ఫ్రెండ్ సర్కిల్ – రూ. 2 లక్షల మెడిసిన్
కాసికల శివ నాగేంద్రం – 60 దుప్పట్లు
నంది సరస్వతి – టవల్స్ 40, దుప్పట్లు 50
పెంట్యాల సీతమ్మ అండ్ టీం (ప్రొవిజిన్స్)
రైస్ 20 బాగ్స్ (25కేజీలు)
ఆయిల్ – 20 లీటర్లు
పంచదార – 20 కేజీలు
చింతపండు – 20 కేజీలు
కందిపప్పు – 22కేజీలు
గోధుమ పిండి – 20 కేజీలు
కెవి సుబ్బమ్మ – బెడ్ షీట్లు 10, టవల్స్ 10, సారీస్ – 12
యన్ స్వరూపా – బెడ్ షీట్లు 10, టవల్స్ 10, సారీస్ – 12
డి. కిరణ్ – 500 చీరలు
డాక్టర్ హరికృష్ణ – టమాటాలు – 2 బాక్స్ లు, బంగాళా దుంపలు – 2 బస్తాలు, మిర్చి – 2 బస్తాలు
షేక్ ఖాసీం – సారీస్, టవల్స్ , షర్ట్స్
వనమా నరేంద్ర – చిన్నపిల్లల చిరుతిండి పదార్థాలు


ఈ కార్యక్రమంలో ముత్తియని రాజేష్, ములక సత్య వాణి రెడ్డి, మాదాల శైలజ, ఉప్పుటూరి శ్రీనివాసరావు, రత్న, మానం పద్మ శ్రీరామ్ బాబు, నేపాకా పద్మ, పేరం అనిత తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించం

● ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, మహానాడు:

తప్పుడు పనులు చేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని జేబులు నింపుకొన్న వారు మాత్రమే ప్రభుత్వాన్ని చూసి భయపడుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. 2019 లో ఓడిపోయినప్పటికీ, ప్రజల్లోనే ఉంటూ, ప్రజల కోసం పని చేశాను. తత్ఫలితంగానే 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో నన్ను గెలిపించారు. 20 ఏళ్ళ తర్వాత తెలుగు దేశం పార్టీ అభ్యర్థి అసెంబ్లీలో అడుగు పెట్టే అవకాశం కల్పించారు. వారి అభిమానాన్ని గౌరవిస్తూ గెలిచిన రోజు నుండి నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాను అని తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు.



జగన్ రెడ్డి పాలనలో గాలికి వదిలేసిన అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నాను. మున్సిపల్ సిబ్బందిని, అధికారుల్ని వెంట పెట్టుకుని క్లీన్ నరసరావుపేట కోసం తపిస్తున్నాను. నియోజకవర్గం వ్యాప్తంగా మురుగు కాల్వలు శుభ్రం చేసి, తాగునీరు, శానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పట్టణంలో 80 శాతానికి పైగా కాలువల్ని క్లీన్ చేసి మురుగు లేని విధంగా తయారు చేశాను అన్నారు. గెలిచిన రోజు నుండి కూడా నియోజకవర్గంలో అక్రమ వ్యాపారాలు, దందాలు, గుట్కా, మట్కా, కల్తీ మద్యం, పేకాట, కోడిపందాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అవి చూసి వైసీపీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు.

ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల రక్షణ బాధ్యత నాది

● ప్రత్యర్థులు దాడి చేస్తే సహించం
● దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి హెచ్చరిక

దర్శి, మహానాడు:

ప్రజా విశ్వాసం కోల్పోయినా వైసీపీ వారిలో మార్పు రాలేదు... దర్శి ప్రాంతంలో కూటమి కార్యకర్తలపై వైసీపీ దాడులు చేస్తే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హెచ్చరించారు. వినాయక నిమజ్జనం సాకుగా చూపుతూ కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసీపీ వాళ్ళు దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దాడిలో గాయపడి, దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాదాపు పది మంది తెలుగుదేశం శ్రేణులను మంగళవారం సాయంత్రం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, పార్టీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడారు.

ప్రతి తెలుగుదేశం కార్యకర్త రక్షణ బాధ్యత నాదని, వైసీపీ దాడులు దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదని, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.



## ప్రజా నాయకుడు బాబుకు తెలుగు వారంతా మద్దతు

● మాజీ మంత్రి జవహర్

విజయవాడ, మహానాడు:

ఏ ఆధారం లేకుండా ప్రజల్లో ఉన్న నాయకుణ్ణి అరెస్ట్ చేసిన విషయాన్ని ప్రజలు ఎప్పుడూ మర్చిపోవద్దని దానిని బ్లాక్ డేగా చూడాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ కోరారు. ప్రజా నాయకుడు, విజనరీ సృష్టికర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసి సంవత్సరం అయిన సందర్భంగా జవహర్ మాట్లాడారు.

అరెస్ట్ అయిన దగ్గర నుండి బయటకు వచ్చేవరకూ ప్రజలు రోడ్డు పైనే ఉన్నారని, ప్రజా నాయకుడు కాబట్టే సుమారు డబ్బై దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ మద్దతు తెలిపారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ఎంతమంది గుండెల్లో ఉన్నారో ప్రపంచం మొత్తానికి తెలిసింది కానీ సైకో రెడ్డికి తెలియలేదని విమర్శించారు. ఆ రోజు మద్దతిచ్చిన ప్రజలకు ఈ రోజు సేవ చేస్తున్నారు... ఇది కదా విజనరీ అంటే.. వరద ప్రభావిత ప్రాంతాల్లో అర్ధరాత్రి రెండున్నరకి నీటిలో ప్రయాణిస్తూ ప్రజలకు ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రిని ఎక్కడైనా చూశారా? వరద ప్రభావిత ప్రాంతాల్లోనే తన ఆఫీస్ ను ఏర్పాటు చేసుకుని నిత్యం



అధికారులను ఉరుకులు పెట్టిస్తూ మోనటరింగ్ చేసే వ్యక్తి ఏ రాష్ట్రానికైనా దొరుకుతాడా? ఈ విషయాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజలు అదృష్టంగా భావించాలని కోరారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు గొప్పతనం సైకో రెడ్డి తెలుసుకుని మాట్లాడాలని జవహర్ హితవు పలికారు.

## సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఘంటసాల, మహానాడు:

ముంపు ప్రభావిత గ్రామాల్లో డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. మంగళవారం ఆయన ఘంటసాల మండలం లంకపల్లి, పూషడం రోడ్డు, యండకుదురు, జీలగలగండి, చల్లపల్లి మండలం మాజేరుల్లో ముంపు బారిన పడిన పంట పొలాలు పరిశీలించారు. అయినంపూడి డ్రైనేజీని వంతెనపై నుంచి పరిశీలించి రైతులతో మాట్లాడారు. యండకుదురు వద్ద అయినంపూడి డ్రైనేజీలో కలిసే లంకపల్లి డ్రైనేజీలో ముంపు మళ్ళింపు కోసం రైతులు తూములు వేయించుకుంటున్న పనులను పరిశీలించారు.

అయినంపూడి డ్రైనేజీ, లంకపల్లి డ్రైనేజీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. జీలగలగండి వద్ద కిక్కిస పెరిగి సమస్యగా మారిన డ్రైనేజీ పరిశీలించారు. ఈ డ్రైనేజీ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బీ.విజయ్ ప్రసాద్, ఏవో కే మురళీకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, ప్రధాన కార్యదర్శి పరిశే చలపతి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, మిక్కిలినేని మధు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గొర్రెపాటి



వెంకట రామకృష్ణ, యండకుదురు సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామయ్య, పూషడం సర్పంచ్ అంకం మారుతీరావు, ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, మాజీ ఎంపీటీసీ గువ్వాబత్తిన నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ యార్లగడ్డ శివరావు, జనసేన నాయకులు నాగార్జున, పంచాయతీ ఈఓ యక్కటి సుబ్రహ్మణ్యం, వీఆర్ఓ రవికుమార్, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హవ్వ... సీఎం ఇంటిపై దాడి చేసిన వారిని పట్టుకోలేరా?

● ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు

ఉండి, మహానాడు:

ఒకప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటిపై, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై గత ప్రభుత్వ హయాంలో కొంతమంది దారుణంగా దాడి చేశారని, వారిని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం పట్ల ఉండి శాసనసభ్యుడు రఘురామ కృష్ణంరాజు విస్మయం వ్యక్తం చేశారు. ఈ కేసులో కొంతమంది హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటీషన్ దాఖలు చేయగా, న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. కొంతమంది సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. సురేష్ అనే వ్యక్తి దొరికాడు. జోగి రమేష్, అవినాష్ వంటి వారిని ఇప్పటికీ పోలీసులు అదుపులోకి తీసుకోలేదు. వీరంతా పరారీలోనే ఉన్నారా? అంటూ ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి ఇంటిపైనే దాడి చేసిన వారి అరెస్టుకు, కోర్టు నుంచి ఎటువంటి ప్రతిబంధకాలు లేకపోయినప్పటికీ... ఇప్పటి వరకు అదుపులోకి తీసుకోకపోతే ప్రజలకు పోలీసుల వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీసులు ఈ అప్రతిష్ఠ నుంచి త్వరగా బయటపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు రఘురామకృష్ణం రాజు అన్నారు.

కాదంబరీ జత్వానిని సీనియర్ ఐపీఎస్ అధికారులైన సీతారామాంజనేయులు, క్రాంతి రానా టాటాతో పాటు మరో ముగ్గురు వేధించినట్టుగా ఆమె వారి పేర్లను ప్రస్తావించారని గుర్తు చేశారు. వారిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టుగా పేర్కొన్నారన్నారు. వరదల కారణంగా ఆమె కేసు మరుగున పడినప్పటికీ, తర్వాత వారిపై చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని కాదంబరి జత్వాని వ్యక్తం చేశారన్నారు. ఇక నా కేసులో విజయ పాల్ పరారీలో ఉండగా, నిందితులైన డిజి ర్యాంక్ అధికారులు ఇక్కడే ఉన్నారన్నారు. వరద ప్రమాదం నుంచి అందరినీ కాపాడిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిపై చర్యలు తీసుకుంటారన్న ఆశాభావం తనకు ఉందని రఘురామకృష్ణంరాజు తెలిపారు. తన కేసులో నిందితులుగా ఉన్న డీజీ ర్యాంకు పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

### కొద్ది ఖర్చుతో రాబోయే విపత్తును ఎదుర్కొవచ్చు

కొల్లేరు నుంచి వరద నీరు ఉప్పుటేరు మీదుగా సముద్రంలోకి వెళ్లే సమయంలో పరిసర గ్రామాలు ముంపునకు గురి కాకుండా కొద్దిపాటి ఖర్చుతో ముందస్తు చర్యలను చేపడితే విపత్తును ఎదుర్కొవచ్చునని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉప్పుటేరు ముంపు ప్రాంతాలు మునగకుండా అతి తక్కువ డబ్బు



ఖర్చుతో పునరుద్ధరణ చర్యలు చేపడితే ముంపు విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునని తెలిపారు. బుడమేరు పునరుద్ధరణ కోసం కోసం వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారని, అందులో తక్కువ మొత్తాన్ని ఖర్చు చేయగలిగితే ఉప్పుటేరు ను పునరుద్ధరించడమే కాకుండా, చాలా నష్ట నివారణను అరికట్టవచ్చునని అన్నారు.


### 400 మందికి పునరావాస కేంద్రం ఏర్పాటు

ఉండి నియోజకవర్గ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో 400 నుంచి 600 ఎకరాలలో పంట నష్టం జరిగిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. పంట నష్టంపై ఇప్పటికే కలెక్టర్‌తో పాటు, వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి సత్వరమే పంటకు నష్టపరిహారాన్ని అందజేసే విధంగా చొరవ తీసుకున్నామని తెలిపారు. గుమ్మలూరు, సిద్దాపురం, చిన్న మిల్లిపాడు, ఆకివీడులోని సమతా నగర్‌లో కొంతమేర ముంపుకు గురైనట్టు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల కొనుగోలు పెద్ద ఎత్తున అవినీతి జరిగిన మాట నిజమేనని ఒక ప్రశ్నకు రాజు అంగీకరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు.

గంజాయి వల్ల బహిరంగ ప్రదేశాలలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని గంజాయి సరఫరాను అరికట్టే విధంగా ఎస్పీతో పాటు, డీఎస్పీతో తరచూ మాట్లాడుతున్నట్టు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 11, సెప్టెంబర్ 2024










## వరద బాధితుల కోసం వెల్లువెత్తుతున్న విరాళాలు

- **సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించిన దాతలు**

**విజయవాడ,మహానాడు:**

వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు.

వ్యాపార ప్రముఖులు, పార్టీ నేతలతో పాటు సామాన్యులు సైతం విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం విరాళాలు అందించిన వారిలో....

1. ఏపీ విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్ & విద్యుత్ ఉద్యోగుల ఐకాస రూ.10 కోట్ల 61 లక్షల 18 వేల 694లు.
2. కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.3 కోట్లు విరాళం(కియా ఇండియా సీఈఓ కబ్ డాంగ్ లీ, తమ ప్రతినిధులు సీఎంను కలిసి చెక్కు అందజేశారు)
3. నారాయణ విద్యా సంస్థల నుండి రూ.2.50 కోట్లు(ఆ సంస్థ ప్రతినిధులు పి.సింధూర, పి.శరణి, పునీత్, ప్రేమ్ సాయి సీఎంను కలిసి చెక్కు అందించారు.)
4. సౌత్ కొరియాకు చెందిన ఎల్.జీ.కంపెనీ గ్లోబల్ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ పాల్ కౌన్ రూ.2 కోట్లు (సీఎంను కలిసి చెక్కు అందజేశారు)
5. దేవీ సీ ఫుడ్స్ తరపున పొట్రు బ్రహ్మానందం, రమాదేవి రూ.2 కోట్లు
6. అవంతి ఫీడ్స్ నుండి అల్లూరి ఇంద్రకుమార్, అల్లూరి నిఖిలేష్ రూ.2 కోట్లు.
7. అక్షయ్ చౌదరి, జెమిని ఇడిబుల్ & ఫాట్స్ ఇండియా లిమిటెడ్ కాకినాడ & కృష్ణపట్నం రూ.2 కోట్లు
8. ప్రొహిబిజన్ & ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ & ఏపీఎస్.బీ.సీ.ఎల్ రూ.1 కోటి 74 లక్షల 82 వేలు
9. ఎర్నేని లక్ష్మీ ప్రసాద్, ఎకోరెన్ ఎనర్జీ ఎండీ రూ.1 కోటి
10. వీసీ.జనార్ధన్ రావు రూ.1 కోటి
11. నున్నా తిరుమలరావు రూ.50 లక్షల (తిరుమల కాలేజీస్ ఛైర్మన్)
12. SEIL ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రూ.50 లక్షలు
13. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ రూ.25 లక్షలు
14. విష్ణు కెమికల్స్ లిమిటెడ్ అధినేత కృష్ణమూర్తి రూ.25 లక్షలు
15. రేస్ పవర్ ఇన్ఫ్రా లిమిటెడ్ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు.
16. అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రూ.25 లక్షలు.
17. జింకా రామాంజనేయులు రూ.15 లక్షలు
18. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టీడీ.జనార్ధన్ రూ.10 లక్షలు
19. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు రూ.10 లక్షలు
20. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి రూ.10లక్షలు
21. జస్టిస్ ఎన్వీ రమణ రూ.10 లక్షలు
22. సరస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటే లిమిటెడ్ రూ.10 లక్షలు
23. విజయవాడ హెూల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మెంబర్స్ వెల్ఫేర్ సొసైటీ రూ.10 లక్షలు
24. గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ రూ.10 లక్షలు
25. డీ.వీ.ఇన్ ఫ్రా & ప్రాజెక్ట్స్ రూ.10 లక్షలు
26. గన్నమనేని మురళీకృష్ణ రూ.10 లక్షలు
27. పొట్లూరి జనార్ధన్ మూర్తి రూ.10 లక్షలు

%28. కోమటి జయరాం, కోమటి కల్పన రూ.10 లక్షలు

29. వి.వెంకటేశ్వరరావు రూ.10 లక్షలు
30. వేమూరు నియోజకవర్గం, గోవాడ గ్రామస్తులు రూ.6 లక్షలు.
31. హిందుస్థాన్ ఫైర్ అండ్ సేఫ్టీ నుండి రూ.5 లక్షలు
32. పి.కృష్ణ చైతన్యారెడ్డి రూ.5 లక్షలు
33. బెజవాడ జ్యుయలరీ & డైమండ్ మర్చంట్స్అసోసియేషన్ రూ.5 లక్షలు
34. డాక్టర్ పి.రామచంద్రారావు, సుబ్బారావు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.5 లక్షలు
35. కృష్ణసాయి ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
36. శ్రీ శ్రీనివాసా గ్రానైట్స్ రూ.5 లక్షలు
37. లక్ష్మీ గ్రానైట్స్ రూ.5 లక్షలు
38. మారం వెంకటరెడ్డి గ్రానైట్స్ రూ.5 లక్షలు
39. బీవీఎల్ రాక్స్ & మినరల్స్ రూ.2 లక్షలు
40. సంతోషిమాతా ఆయిల్స్ & ఫాక్ట్స్ లిమిటెడ్ రూ.5 లక్షలు
41. ఓ.పీ.గొయాంకా రూ.5 లక్షలు
42. లోహియా ఇడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
43. సాయి స్టోన్స్ రూ.5 లక్షలు
44. ఎస్.ఆర్.కన్స్ట్రక్షన్ కంపెనీ రూ.5 లక్షలు
45. కె.రాధాకృష్ణ రూ.4 లక్షల 40 వేలు.
46. కృత్తివెన్ను మండలం టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు రూ.3 లక్షల 64 వేల 720
47. హనుమాన్ ఎక్స్ పోర్ట్స్ రూ.3 లక్షలు
48. ANA ఓల్వో ప్రైవేట్ లిమిటెడ్ రూ.3 లక్షలు

49 అమూల్య మినరల్స్ రూ.3 లక్షలు

50. ఇంపీరియల్ గ్రానైట్స్ రూ.3లక్షలు
51. వింటర్ గ్రానైట్స్ రూ.1లక్ష

53. ఐ.విద్యాసాగర్ రావు రూ.3 లక్షలు

53. సత్యకృష్ణ గ్రానైట్స్ రూ.3 లక్షలు

54. మేఘన మెడికల్స్ రూ.2 లక్షల 50 వేలు
55. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ.2 లక్షలు
56. డి.శ్రీకాంత్ రూ.2 లక్షలు
57. శ్రీతేలప్రోలు బాపనయ్య విద్యా ధర్మనిధి ట్రస్ట్ రూ.2 లక్షలు
58. ఎస్ఎస్ఎన్ఆర్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 లక్షలు
59. టీడీపీ నేత కనకపర్తి శ్రీనివాసరావు రూ.2 లక్షలు
60. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రూ.1 లక్షా 50 వేలు(ఒక నెల వేతనం)
61. వేములపల్లి శ్రీనివాసరావు రూ.1 లక్షా 50 వేలు
62. ఆర్నా స్టోన్స్ రూ.1 లక్ష
63. కె.ఎస్.ఆర్ గ్రానైట్స్ రూ.1 లక్ష
64. వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ సొసైటీ రూ.1 లక్ష
65. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిాస్ అసోసియేషన్ రూ.1 లక్ష.
66. యార్లగడ్డ దమయంతి రూ.1 లక్ష(పెన్షన్ డబ్బులు, దాచుకున్న సొమ్ము)
67. సుశీల్ జి ప్యాకేజింగ్ ఇండస్ట్రీస్ రూ.1 లక్ష
68. సుశీల్ ప్లాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 లక్ష
69. ఎస్సార్ ప్యాకేజింగ్ రూ.1 లక్ష
70. డి.వీరారెడ్డి రూ.1 లక్ష
71. ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్స్ సప్లైర్స్ అండ్ ఇంటిగ్రేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.1 లక్ష
72. కాజా నాగేశ్వరరావు రూ.1 లక్ష
73. పి.వెంకటేశ్వరరాజు రూ.1 లక్షల(ఉండి)
74. కె.జవహర్ లాల్ నెహ్రూ రూ.1 లక్ష
75. కె.సుశీల రూ.1 లక్ష
76. కొడాలి వీర కుమార్ రూ.1 లక్ష
77. పాసాల వెంకటాచలం రూ.90 వేలు
78. తిరుమల శెట్టి చంద్రమౌళి రూ.30 వేలు
79. మామిడిశెట్టి గోవిందరావు రూ.25 వేలు
80. బి.రామ్మోహన్ రావు రూ.25 వేలు
81. వై.అజిత రూ.25 వేలు
82. విప్రో ఫైర్ & సేఫ్టీ రూ.10 వేలు
83. సీజేఆర్ఎల్ ఫైర్ అండ్ సేఫ్టీ సర్వీసెస్ రూ.10 వేలు.
84. ఇస్కాన్ యుఎస్ఎ వారి సౌజన్యంతో ప్రొటీన్ ఫుడ్ ఐటెమ్స్ 10 వేల కిట్లు అందజేశారు.






## ఆగిన బుడమేరు లీకేజీలు!

- **కట్టనూ బలోపేతం చేసిన ఇంజినీరింగ్ నిపుణులు**
- **స్పందిస్తున్న దాతలు**
- **మంత్రి లోకేష్‌కు చెక్కుల అందజేత**

**విజయవాడ, మహానాడు:**

బుడమేరు గండ్లను ఇంజినీరింగ్ నిపుణులు, అధికారులు, సిబ్బంది సమర్థంగా పూడ్చడంతో లీకేజీలు కూడా నిలిచిపోయాయి. అదే విధంగా కట్టను బలోపేతం చేశారు. దీంతో సీపేజ్ లీకేజీలకూ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడింది.



ఈ పనులను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్ పర్యవేక్షించారు. ఇదిలా వుండగా, విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద పూర్తిగా తగ్గుముఖం పట్టింది. దీంతో సహాయక చర్యలు అధికారులు ముమ్మరం చేశారు. పేరుకుపోయిన బురదను తొలగిస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ తగిన చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. అవసరమైన నిత్యావసర కిట్లు సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. కాగా, మంగళవారం వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి చెక్కులు పలువురు ప్రముఖులు అందజేశారు.



**విరాళాల వివరాలు..**



- పుంగనూరు నియోజకవర్గానికి చెందిన విజయ వాణి ప్రింటర్స్ అండ్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ యజమాని ఎన్.చంద్రకళ రూ.25 లక్షలు
- విజయవాడకు చెందిన సీవెల్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎమ్. వీరసత్య రూ.10 లక్షలు
- కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర టీడీపీ నేతలు కలిసి రూ.లు 4,59,867
- విజయవాడకు చెందిన వీరమాచినేని పవన్ రూ.లు 3,66,666
- విజయవాడకు చెందిన వికాస్ విద్యావనమ్ యజమాని ఎస్ఆర్ పరిమి రూ.లు 2,50,000



- ఏపీఎస్ఏసీఎస్ ల్యాబ్ టెక్నీషియన్స్ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్-124) ప్రతినిధులు రూ.లక్ష
- రాయచోటి నియోజకవర్గానికి చెందిన శ్రీనాథ్ ఫంక్షన్ హాల్ యజమాని జి.శ్రీనాథ్ రూ.లక్ష
- కడపకు చెందిన ఎస్.ఏ ప్రతాప్ రూ.55 వేలు
- కడపకు చెందిన ఎన్.సాయి వర్ష రూ.50 వేలు
- సత్తెనపల్లికి చెందిన చౌటా వాసవి రూ.25 వేలు
- వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.





09
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 11, సెప్టెంబర్ 2024




విజయవాడ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వరద బాధితుల సహాయార్థం సీఎం చంద్రబాబుని కలిసి రూ.2 లక్షల చెక్కుని అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు



నారాయణ విద్యా సంస్థల నుండి రూ.2.50 కోట్లు విరాళంగా ఇచ్చారు. నారాయణ సంస్థ తరపున ఆ సంస్థ ప్రతినిధులు పి.సింధూరు, పి.శరణి, పునీత్, ప్రేమ్ సాయి సీఎంను కలిసి విరాళం అందించారు.



ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి రూ.10 లక్షలు



ఎమ్మెల్యే ఎమ్. ఎస్. రాజు రూ.2 లక్షలు



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రూ.1.5 లక్షలు, ఒక నెల వేతనం




అక్షయ్ చౌదరి, జెమిని ఇడిబుల్ & ఫాట్స్ ఇండియా లిమిటెడ్ కాకినాడ & కృష్ణపట్నం రూ.2 కోట్లు



ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూలు అసోసియేషన్, గుంటూరు వారు రూ.లు 2,50,000, గుంటూరు ఆక్స్ఫర్డ్ , ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ స్కూల్ వారు రూ.5,00,000 చెక్కులను కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి కి మంగళవారం అందజేశారు. వీటిని వరద బాధితుల కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, స్కూళ్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్ళి ఇద్దరు మృతి!

నరసరావుపేట, మహానాడు: నరసరావుపేట పాలపాడు రోడ్డులో కాల్వలో ఈతకు వెళ్ళిన ఇద్దరు మృతి చెందారు. పసుమర్థి సంతోష్ (22) రామిరెడ్డి పేట, సురుపుల వెంకట సుధీర్ (9) నరసరావుపేటకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృత దేహాలను ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ఇందిరా కాంగ్రెస్ వర్సస్ ఆర్ ఆర్ కాంగ్రెస్

- ఆర్ ట్యాక్స్... ఆర్ ఆర్ ట్యాక్స్ .. ఆర్ ఆర్ ఆర్ ట్యాక్స్ .. బీ ట్యాక్స్... యూ ట్యాక్స్
- రేవంత్ ఏ పని చేసినా దాని వెనుక వసూళ్లే
- హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు
- కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
- అర్ అర్ కాంగ్రెస్‌కు ఏఐసీసీకి గ్యాప్ ఉంది
- బాధితులకు సాయం వదిలేసి, కలెన్షన్ల బిజీలో కాంగ్రెస్ నేతలు
- హైడ్రా వెనక వందల కోట్లు చేతులు మారుతున్నాయి
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. బీజేపీ వేసిన ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది.

పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని గతంలో కోర్టులో పిటిషన్ వేశాం. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లను వెంటనే స్పీకర్ ముందు ఉంచాలని స్పీకర్ కార్యదర్శిని ఆదేశిస్తూ, 4 వారాల్లోగా తేల్చాలంటూ తీర్పునివ్వడం ప్రజాస్వామ్యంలో చరిత్రాత్మకమైనది.

హైకోర్టు తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించడం మంచి పరిణామం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే గారి దృష్టికి తీసుకెళ్లి తీర్పును గౌరవించేలా నిర్ణయం తీసుకోవాలి.ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఇచ్చిన తీర్పును, భారత రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది.

గతంలో బీఆర్ఎస్.... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు పాల్పడినప్పుడు, దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు పార్టీ మారితే



వారి ఇళ్ల ముందు చావు డప్పు కొట్టమన్నారు. ఆయనే ఇప్పుడు ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో అనైతికంగా చేర్చుకుంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?

పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యేలను అసెంబ్లీ సభ్యత్వానికి అనర్హత వేటు వేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. మరి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇందిరా కాంగ్రెస్ నిర్ణయాలు ఇక్కడున్న అర్ అర్ కాంగ్రెస్ అమలు చేయదా?

కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి ఇందిరా కాంగ్రెస్ వర్సెస్ ఆర్.ఆర్ కాంగ్రెస్ అనేలా ఉంది. రాష్ట్రంలో ఉన్న అర్ అర్ కాంగ్రెస్ కు ఏఐసీసీ కి గ్యాప్ ఉంది. ఏఐసీసీ నిర్ణయానికి విరుద్ధంగా ఆర్.ఆర్ కాంగ్రెస్ నడుచుకుంటున్నట్లుగా అనిపిస్తున్నది. పీఏసీ చైర్మన్ విషయంలో సంప్రదాయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేసింది

కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ రేవంత్ ప్రభుత్వం మరో తప్పిదానికి పాల్పడింది. ఇతర పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ గా నియమించడాన్ని వ్యతిరేకిస్తున్నాం. పార్టీ మారిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

పద్దుల కమిటీ.. ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి పైసా గురించి, తప్పుడు లెక్కల గురించి ప్రశ్నించే పీఏసీ కమిటీ. ఎప్పుడు కూడా ప్రతిపక్షానికి ఇవ్వడం జరుగుతుంది. కాని ఆ ఆనవాయితీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం సబబు కాదు. బీఆర్ఎస్ ముగ్గురు పేర్లు పంపినప్పటికీ..తమ ఇష్టానుసారంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమే.

సీనియర్ నాయకులు విభేదిస్తున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. అందుకే పార్టీలో ఎమ్మెల్యేల చేరికల సమయంలో ఎక్కడా సీనియర్ నాయకులు కనిపించడం లేదు. ప్రజలకిచ్చిన హామీలను వదిలేసి, వరద బాధితులకు సాయం వదిలేసి, కలెన్షన్ల బిజీలో కాంగ్రెస్ నేతలు. ఆర్ ట్యాక్స్, ఆర్ ఆర్ ట్యాక్స్ , ఆర్ ఆర్ ఆర్ ట్యాక్స్ , బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ ఇలా కలెక్షన్లలో మునిగి తేలుతున్నారు.

రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా, రైతుబంధు ఇవ్వకుండా కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారు. ఇప్పటికైనా కోర్టు తీర్పునకు అనుగుణంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను కోరుతున్నాం.

హైడ్రా ఆరంభ శూరత్వమని ముందే చెప్పాము. కావాలనే హైడ్రా కోరలను ముఖ్యమంత్రి పీకేశారు. కుటుంబ ప్రెషర్స్ , ఓవైసీ కి భయపడే హైడ్రా పై సీఎం వెనక్కి తగ్గారు. హైడ్రా వెనక వందల కోట్లు చేతులు మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ ఏ పని చేసినా దాని వెనుక వసూల్స్ ఉంటాయి. రేవంత్ రెడ్డి కి దిన దిన గండంగా మారిన సీఎం పదవి

పీసీసీ అధ్యక్ష పదవి సీఎం రేవంత్ చెప్పిన వ్యక్తికి రాలేదు. హైకోర్టు తీర్పుపై మంత్రి పొన్నం వ్యాఖ్యలే నిదర్శనం. మంత్రుల కు ముఖ్యమంత్రికి మధ్య గ్యాప్ ఉందన్న విషయం బయటపడింది.



## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

రౌతులపూడి, మహానాడు: కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సందర్శించారు.. ఆసుపత్రి లో వివిధ వార్డులలో వైద్యం పొందుతున్న రోగులను ఆమె పరామర్శించారు. అధిక శాతం మంది రోగులు అతిసారా (డయేరియా ), వైరల్ ఫివర్ వంటి లక్షణాలతో బాధ పడుతున్నారని అక్కడ వైద్య బృందం ఎమ్మెల్యేకి తెలిపారు. బెడ్స్ పై ఇద్దరు, ముగ్గురు రోగులు ఉన్న పరిస్థితి ని గమనించిన ఎమ్మెల్యే వైద్య బృందాన్ని వివరణ కోరారు. ఆసుపత్రి లో అదనపు భవనం నిర్మించిన కాంట్రాక్టర్‌లకు బిల్లులు ప్రభుత్వం ల్లించకపోవడంతో ఆ తాళాలు వేశారని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి పరిస్థితి, జరిగిన ఘటనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తాను అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య బృందం ను కోరారు. కార్యక్రమంలో ఎన్డీయే శ్రేణులు పాల్గొన్నారు.



## అమరావతి రైతుల విరాళం రూ. 3.31లక్షలు


- మంత్రి సవిత చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి అందజేత

విజయవాడ, మహానాడు: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత చేతుల మీదుగా రూ. 3.30 లక్షలను 29 గ్రామాల రాజధాని రైతులు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబును కలిసి మంత్రి సవిత చేతుల రూ.3.31లక్షల చెక్ ను అందజేశారు. రైతులను సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు చిట్టిబాబు, శ్రీధర్, రవి, అనిల్, శ్రీనివాస్ సహా 29 గ్రామాల రాజధాని రైతులు పాల్గొన్నారు.

## నిర్మలమ్మకు ఏపీ నష్ట తొలి నివేదిక

- కేంద్ర మంత్రితో ఏపీ ఆర్థిక మంత్రి, అధికారులు భేటీ

న్యూఢిల్లీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంగళవారం సుమారు 20 నిముషాలు ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర అధికారులు భేటీ అయ్యారు. విజయవాడ సహా... రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వరదల వల్ల సంభవించిన నష్టంపై కేంద్ర మంత్రికి వివరాలు అందించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక నివేదిక కాపీని నిర్మలా సీతారామన్ అందజేశారు. కేంద్ర మంత్రితో భేటీకి ముందు... కేశవ్, రాష్ట్ర అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడి, సూచనలు ఇచ్చారు. నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్ళాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రస్తుతం సంభవించిన వరదలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ప్రభావం చూపినట్టు కేంద్రం దృష్టికి కేశవ్ తీసుకువెళ్ళారు.



పట్టణ ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉందని, చిన్న మధ్యతరగతి ప్రజానీకం పై తీవ్ర ప్రభావం చూపినట్టు వివరించారు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, వృత్తి పరమైన వ్యాపారులు దెబ్బతిన్నాయని, సీఎం మంగళవారం రాష్ట్రంలోని బ్యాంకర్లతో భేటీ అయ్యారని, వరదల ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు, వారికి చేయూత ఇచ్చేందుకు సహకారాన్ని ఇవ్వాలని కేశవ్ కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు వాయిదా వేయాలని, వడ్డీలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని సీఎం తరపున ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వారిని ఆదుకోవడానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో చంద్రబాబు చెప్పిన విషయాలను నిర్మలా సీతారామన్ కు వివరించారు.

చంద్రబాబు చెప్పిన విషయాలు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికపై కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించినట్టు కేశవ్ వెల్లడించారు. తుది నివేదిక కూడా త్వరగా ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని తమకు చెప్పినట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఒక కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోందని, అవసరాన్ని బట్టి మరో బృందం కూడా రాష్ట్రానికి వస్తుందని కేశవ్‌కి నిర్మలా సీతారామన్ చెప్పారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | బుధవారం 11, సెప్టెంబర్ 2024

# 'దేవర' థియేట్రికల్ ట్రైలర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. అభిమానులు సహా అందరూ ఎంతో ఆత్రుతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి విడుదలైన మూడు సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం మేకర్స్ 'దేవర' మూవీని థియేట్రికల్ ట్రైలర్‌ను ముంబైలో ఘనంగా నిర్వహించారు. నిర్మాత కరణ్ జోహార్, అనిల్ తడాని సహా పలువురు ప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. 2 నిమిషాల 35 సెకన్లున్న ఈ ట్రైలర్ మాస్ ఎలిమెంట్స్ ప్యాక్డ్‌గా ఉంది. ఎన్టీఆర్ అభిమానులకు, యాక్షన్ మూవీ లవర్స్ కోరుకునే అంశాలతో నిండి ఉంది. ఈ మూవీ కోసం దర్శకుడు కొరటాల శివ క్రియేట్ చేసిన ప్రత్యేకమైన ప్రపంచం, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయి. ట్రైలర్‌ను గమనిస్తే ప్రకాష్ రాజ్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైంది. తీరప్రాంతంలో ఎలాంటి భయాలు లేని ప్రజలు నివసిస్తుంటారు. అక్కడ ఉండే భైరా (సైఫ్ అలీఖాన్) ఓ క్రూరమైన గ్యాంగ్‌తో ఆకృత్యాలకు పాల్పడుతుంటాడు. ఇలాంటి కొంత మంది కరుడుగట్టిన గ్రామస్థులకు భయాన్ని పరిచయం చేస్తాడు 'దేవర' (ఎన్టీఆర్) . ఆ గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి రక్షించే పవర్‌ఫుల్ పాత్రలో ఎన్టీఆర్ పాత్ర మనకు పరిచయం అవుతుంది.



# సెప్టెంబర్ 12న ఈటీవీ విన్‌లో
# మా 'కమిటీ కుర్రోళ్ళు' రీ రిలీజ్

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 9న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది.

ఈ చిత్రం సెప్టెంబర్ 12నుంచి ఈటీవి విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' టీం ప్రీ స్ట్రీమింగ్ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. నిహారిక కొణిదెల మాట్లాడుతూ.. మా సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ కి మరోసారి థాంక్ యూ సో మచ్. నా ఇండస్ట్రీ జర్నీ ఈటీవీ డీ జూనియర్స్ షో తో స్టార్ట్ చేశాను. నన్ను ఆడియన్స్ కి పరిచయం చేసిన ఈటీవీకి థాంక్ యూ సో మచ్. ఈటీవిలో వచ్చే కంటెంట్ మీ మా మన అనుకునేలా వుంటుంది.'కమిటీ కుర్రోళ్ళు' అలాంటి సినిమానే. మీ సినిమాలా అనుకొని తీశాం. ఈ సినిమా ఈటీవీలో రావడం మేము తీసుకున్న బెస్ట్ డెసిషన్. సెప్టెంబర్ 12న ఈటీవి విన్ లో మా 'కమిటీ కుర్రోళ్ళు' రీరిలీజ్ అవుతుంది.



థియేటర్ లో ఎలా అయితే పండగ, జాతరలా ఎంజాయ్ చేశారో, ఈటీవీ విన్ లో కూడా చూసి అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

# సెప్టెంబర్ 13న స్ట్రీమింగ్ కానున్న 'రఘు తాత'

మహానటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రఘు తాత. హెూంబళే ఫిల్మ్స్ బ్యానర్ మీద విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆడియెన్స్ థియేటర్లో మంచి రెస్పాన్స్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. సెప్టెంబర్ 13 నుంచి ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించిన ఈ తరుణంలో కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. 'నమ్మిన దాని కోసం నిలబడే ఓ ధైర్యశాలి పాత్రను రఘు తాత చిత్రంలో పోషించడం ఆనందంగా ఉంది. ఆ పాత్రకు జీవం పోయడం ఓ సవాలుగా అనిపించింది. జీ5లో ఈ ఆకర్షణీయమైన కథనం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువ అవుతుండటం సంతోషంగా ఉంది' అని అన్నారు.



హెూంబలే ఫిలింస్ అధినేత విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ.. "రఘుతాత' ప్రపంచ డిజిటల్ ప్రీమియర్ కోసం జీ5తో భాగస్వామి అయినందుకు మాకు సంతోషంగా ఉంది. విజువల్ ట్రీట్, ఎమోషనల్ జర్నీగా సాగే రఘు తాత చిత్రం ఈ జీ5 ద్వారా అందరి వద్దకు చేరుతోంది. 'రఘుతాత' అనేది మాకు ఒక ప్రత్యేక ప్రాజెక్ట్. ఇది సున్నితత్వం, హాస్యంతో ఉండటమే కాదు సామాజిక సమస్యలను తెలియజేస్తుంది' అని అన్నారు.

దర్శకుడు సుమన్ కుమార్ మాట్లాడుతూ.. "రఘుతాత' సినిమా మా జీవితంలో ఓ మరుపురాని ప్రయాణంగా నిలుస్తుంది. ఈ చిత్రం భాషా, ప్రాంతం అన్న తేడా లేకుండా అందరినీ అలరించగలిగింది. ఇక జీ5లో ప్రపంచ డిజిటల్ ప్రీమియర్ కోసం ఎదురు చూస్తున్నాను' అని అన్నారు.

# 'ఉత్సవం' అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న
# రూటెడ్ స్టోరీ: రెజీనా కసాండ్రా

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**

డైరెక్టర్ అర్జున్ సాయి ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్ గా అనిపించింది. ఈ కథలో సోల్ వుంది. నాటక రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. అది నాకు చాలా నచ్చింది. అర్జున్ సాయి సెన్సిబుల్ డైరెక్టర్. ఆడియన్స్‌కి థియేటర్స్‌కి తీసుకురావడానికి ఎలిమెంట్స్ కావాలో తెలిసిన డైరెక్టర్. చాలా అద్భుతమైన నటులు ఇందులో వున్నారు. అలాగే డీవోపీగా రసూల్ గారు, మ్యూజిక్ అనూప్ రూబెన్స్.. ఇలా అన్నీ చక్కగా కుదిరాయి.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

ఇందులో నేను కార్పోరేట్ ఎంప్లాయ్ గా కనిపిస్తాను. తనకి లవ్ మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్. నా క్యారెక్టర్ ఇండిపెండెంట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్ గా అనిపించింది.

**మీరు చిన్నప్పుడు స్టేజ్ ప్లేస్ చేసేవారా?**

నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్, కాలేజ్ డేస్ లో ప్లేస్ చేశాను. ఈ సినిమాలో రంగస్థలం నటులు గురించి చాలా అద్భుతమైన సన్నివేశాలు వున్నాయి. అవన్నీ ఆడియన్స్ ని హత్తుకునేలా వుంటాయి.

**దిలీప్ ప్రకాష్ గురించి ?**

దిలీప్ హార్డ్ వర్కింగ్ యాక్టర్. చాలా పాజిటివ్ సోల్. ఎప్పుడూ పాజిటివ్ మైండ్ సెట్ తో వుంటారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తనకి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పని చేసిన అందరూ చాలా సిన్సియర్ గా పని చేశారు. ప్రకాష్ రాజ్ గారు, నాజర్ గారు థియేటర్స్ నుంచే వచ్చారు. వారితో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. చాలా నేర్చుకున్నాను.

# 'వేట్టైయాన్ - ది హంటర్' నుంచి లిరికల్ సాంగ్

మెరుపై వచ్చిండే.. మడత పెట్ట వచ్చిండే.. మనసు పెట్టి వచ్చిండే.. అంటూ పక్కా మాస్ బీట్‌తో అమ్మాయి పాడే పాట వింటుంటే అందరూ స్టెప్పులేయాలనిపిస్తోంది. ఇంతకీ అంతలా అందరినీ మడత పెట్టేలా వచ్చిందెవరో తెలుసుకోవాలంటే 'వేట్టైయాన్ - ది హంటర్' సినిమా చూసేయాల్సిందేనంటున్నారు మేకర్స్.







సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వేట్టైయాన్ - ది హంటర్'. 'వేట్టైయాన్ - ది హంటర్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్– ది హంటర్'. పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు పుట్ ట్యాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ నాలుగోసారి రజినీకాంత్ వేట్టైయాన్ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు.

'మనసిలాయో..' అంటూ సాగే ఈ పాట వింటుంటే ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతుంది. రజినీకాంత్, మంజు వారియర్ మధ్య వచ్చే పాట అని తెలుస్తుంది.



# అక్టోబర్ 12న 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. దసరా సందర్భంగా 'జనక అయితే గనక' చిత్రాన్ని అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంట్రెస్టింగ్ వీడియో క్రియేట్ చేసి రిలీజ్ చేశారు. వీడియో గమనిస్తే..'జనక అయితే గనక' ఓవర్‌సీస్ హక్కులు సొంతం చేసుకున్న హీరో సుహాస్‌కి అందరూ ఫోన్ చేసి సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడని అడుగుతుంటారు. వీరి గోల భరించలేక.. నిర్మాత దిల్ రాజుకి సుహాస్ ఫోన్ చేసి రిలీజ్ డేట్ గురించి అడగటం.. ఆయన దానికి మాట్లాడుతూ మన సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే సబ్జెక్ట్ కాబట్టి దసరా సందర్భంగా అక్టోబర్ 12న 'జనక అయితే గనక' చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు తెలియజేశారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144